

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 367 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 17 మార్చి 2025 | వెల : 4/-



## దొంగలు, దోపిడీదారులను బట్టలిప్పి

# నిలబెడతా

**ధనిక రాష్ట్రమైన తెలంగాణను కేసీఆర్ దివాలా తీయించారు**

**స్టేషన్ ఘనపూర్‌లో ప్రజాపాలన సభలో హాజరైన రేవంత్ రెడ్డి**

- తెలంగాణ ఉద్యమానికి ఈ ప్రాంతం పురిటిగడ్డ అని వెల్లడి
- తెలంగాణకే ఆదర్శంగా స్టేషన్ ఘనపూర్‌ను తీర్చిదిద్దుతాం
- ధనిక రాష్ట్రమైన తెలంగాణను కేసీఆర్ దివాలా తీయించారు
- ఉచిత కరెంటు పేరుతో డిస్కంలకు భారీగా బకాయిలు పెట్టారు

**జనగామ**

తెలంగాణలో ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందని, రాణి రుద్రమదేవి, సమ్మక్క సారలమ్మ వంటి వీరనారీమణులు పాలించిన నేల ఇది అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి ఈ ప్రాంతం పురిటిగడ్డ అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మామునూరు ఎయిర్‌పోర్టును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చామని, ఇప్పుడుది నిలుపుకుంటున్నామని చెప్పారు. ప్రస్తుతం స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో రూ.800 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చిందని ఆయన విమర్శించారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణను కేసీఆర్ దివాలా తీయించారని మండిపడ్డారు. ఉచిత కరెంటు పేరుతో డిస్కంలకు భారీగా బకాయిలు పెట్టారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్లను అందిస్తోందని ఆయన గుర్తు చేశారు. ఇప్పటివరకు 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రధాన కారణమైన ఉద్యోగ నియామకాలు వేగంగా జరుగుతున్నాయని, ఒక్క సంవత్సరంలోనే 55 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం గత ప్రభుత్వం చేసిన అప్పులకు సరిపోవడం లేదని, అయినప్పటికీ సంక్షేమ పథకాలకు నిధులు ఆపడం లేదని ఆయన స్పష్టం చేశారు. - మిగతా3లో



## కాంగ్రెస్ ముసుగులో ఉన్న బీజేపీ మనిషి రేవంత్

- అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్
- కేసీఆర్‌పై వ్యాఖ్యల ఎఫెక్ట్.. రేవంత్‌కు హరీష్‌రావు సవాల్
- తిట్ల పోటీ పెడితే రేవంత్ రెడ్డికే మొదటి బహుమతి
- సీఎం రేవంత్‌కు సంస్కారం ఉందా?
- కేసీఆర్‌ను మార్చురీకి పంపాలని ఆయన మాట్లాడుతున్నారు
- కేసీఆర్ చావును కోరుకుని అనుచిత వ్యాఖ్యలు చేసి.. మళ్లీ మాట మార్చి బీఆర్ఎస్ పార్టీని అన్నట్టుగా చెప్పారు.

**హైదరాబాద్**

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు మాజీ మంత్రి హరీష్‌రావు కౌంటరిచ్చారు. తిట్ల పోటీ పెడితే రేవంత్ రెడ్డికే మొదటి బహుమతి వస్తుందని సెటైర్లు వేశారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న రేవంత్ భాష వల్ల తెలంగాణ - మిగతా3లో

## ఓటమి భయంతోనే తమిళనాడులో

# కొత్త డ్రామా

- త్రిభాషా విధానంపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారు
- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- 'దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని డీఎంకే వితండవాదం చేస్తోంది
- డీలిమిటేషన్, జాతీయ విద్యావిధానంపై దివాలాకోరుతనంతో డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయి



**హైదరాబాద్**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి స్టాలిన్ డీలిమిటేషన్, త్రిభాష విధానంపై రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. త్రిభాషా విధానంపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..'దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని డీఎంకే వితండవాదం చేస్తోంది. డీలిమిటేషన్, జాతీయ విద్యావిధానంపై దివాలాకోరుతనంతో డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయి. 2026 తమిళనాడు ఎన్నికల్లో ఓటమి నుంచి తప్పించుకోవడానికి డీఎంకే తప్పుడు ప్రచారం చేస్తోంది. దీన్ని బూచిగా చూపించి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులో లిక్కర్ సరఫరాలో కుంభకోణం తెరపైకి వచ్చింది. - మిగతా3లో



## శాంతి వైపే భారత్ అడుగులు

- వైరం ఎప్పటికీ కోరదు..
- భారతదేశం శాంతి గురించి మాట్లాడినప్పుడల్లా ప్రపంచం దాని మాట వింటుంది
- ఇది గౌతమ బుద్ధుడు, మహాత్మా గాంధీ పుట్టిన భూమి
- ప్రకృతితో లేదా ప్రపంచ దేశాలతో భారతదేశం ఎప్పుడూ ఎలాంటి వైరాన్ని కోరుకోదు
- ప్రకృతితో లేదా దేశాల మధ్య కలహాలు కోరుకోం
- ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



## హైపర్‌లూప్ 'పాడ్'.. అరగంటలో 350 కిలోమీటర్ల ప్రయాణం

- ఆసియాలో అతి పొడవైన హైపర్‌లూప్ ట్యూబ్ (410 మీ) త్వరలో అందుబాటులోకి
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ సహాయంతో అభివృద్ధి చేస్తున్న హైపర్‌లూప్ ట్యూబ్
- 'భారత్‌లో త్వరలోనే ప్రపంచంలోనే అతి పొడవైన హైపర్‌లూప్ ట్యూబ్ అవుతుంది.

## రోబోలతో సెర్చ్ ఆపరేషన్..

**రోబోల వినియోగంతో సహాయక చర్యలు ముమ్మరం**

**23 రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది.**

**12 ఏజెన్సీలకు చెందిన 650 మంది సభ్యులు షిఫ్టుల వారిగా సహాయక చర్యలు**

**రోబోలు సమర్ధవంతంగా పనిచేసేందుకు కావాల్సిన అదనపు ఏర్పాట్లు**





**మహబూబ్‌నగర్**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ కోసం 23 రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. ఇప్పటికీ కేవలం ఒక మృతదేహం మాత్రమే లభ్యం అయింది. మిగిలిన ఏడు మృతదేహాల కోసం నిరంతరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. 12 ఏజెన్సీలకు చెందిన 650 మంది సభ్యులు షిఫ్టుల వారిగా సహాయక చర్యలు చేపడుతున్నారు. పెద్ద మొత్తంలో పేరుకుపోయిన బురద భారీగా ఉబికి వస్తున్న ఊటనీరు పనులకు ఆటంకంగా మారింది. రోబోల వినియోగంతో సహాయక చర్యలు ముమ్మరం అవుతాయని భావిస్తున్నా ఇంకా రోబోల పని ప్రారంభం కాలేదు. అటానమస్ హైడ్రాలిక్ పవర్ రోబోలు మూడింటిని వినియోగించనున్నారు. ఒక్కో మిషన్ నిమిషానికి వెయ్యి క్యూబిక్ మీటర్ల సామర్థ్యం గల బురద, మట్టిని తొలగిస్తోంది. మానవుల కంటే 15 రెట్లు అధికంగా ఈ రోబోల పని చేస్తాయని నిర్వాహకులు చెబుతున్నారు. టన్నెల్ ప్రమాద జీరో పాయింట్ వద్ద 50 మీటర్ల పరిధిలో ప్రమాదకరంగా ఉండటంతో అక్కడ ఈ రోబోలు వినియోగించాలని నిర్ణయించారు. రోబోలు సమర్ధవంతంగా పనిచేసేందుకు కావాల్సిన అదనపు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జీపీఆర్, క్యాడవర్ డాగ్స్ సూచించిన D1 నుంచి D2 అనుమానిత - మిగతా3లో

# శాంతి వైపే భారత్ అడుగులు

ప్రధాని మోదీ, ఏఐ పరిశోధకుడు లెక్స్ ఫ్రిడ్‌మెన్ మధ్య ఆసక్తికరమైన పాడ్‌కాస్ట్ ఒకటి సాగింది. కొద్దిసేపటి క్రితమే విడుదలైన ఈ పాడ్‌కాస్ట్‌లో మోదీ తన జీవితంలోని పలు ఆసక్తికర విషయాలను, చిన్ననాటి అంశాలను పంచుకున్నారు. అలాగే భారత్ శాంతి అన్వేషణ, పాకిస్తాన్‌తో సంబంధాలతో సహా అనేక అంశాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ.. భారతదేశం శాంతి గురించి మాట్లాడినప్పుడల్లా ప్రపంచం దాని మాట వింటుందని. ఎందుకంటే ఇది గౌతమ బుద్ధుడు, మహాత్మా గాంధీ పుట్టిన భూమి. ప్రకృతితో లేదా ప్రపంచ దేశాలతో భారతదేశం ఎప్పుడూ ఎలాంటి వైరాన్ని కోరుకోదని ప్రధాని మోదీ అన్నారు.

'మనం శాంతి గురించి మాట్లాడినప్పుడల్లా ప్రపంచం భారత్ మాట వింటుంది. ఎందుకంటే ఇది గౌతమ్ బుద్ధా, మహాత్మా గాంధీ పుట్టిన భూమి. మనది సామరస్యాన్ని సమర్థించే దేశం. ప్రకృతితో లేదా దేశాల మధ్య కలహాలు కోరుకోం. మనం శాంతిని నెలకొల్పేవారిగా వ్యవహరించగలిగిన చోట, ఆ బాధ్యతను సంతోషంగా స్వీకరించాం' అని ప్రధానమంత్రి అన్నారు. తన బలం మోదీ కాదు, దేశంలోని 1.4 బిలియన్ ప్రజలు. తాను ప్రపంచ నాయకులతో కరచాలనం చేసినప్పుడల్లా, కరచాలనం చేసేది మోదీ కాదు, భారతదేశ ప్రజలే. తను ఎక్కడికి వెళ్ళినా, వేల సంవత్సరాల అనాదిగా సంస్కృతి, వారసత్వాన్ని తనతో తీసుకువెళతానని ప్రధాని మోదీ అన్నారు. వేల సంవత్సరాల వేద సంప్రదాయం, స్వామి వివేకానంద బోధనలను తనతో ప్రతీ చోటకు తీసుకెళ్తానని ప్రధాని మోదీ అన్నారు.

**బాల్యంలో పేదరికం.. కానీ ఎప్పుడూ అది బరువుగా అనిపించలేదు: ప్రధాని మోదీ**

అమెరికన్ పాడ్‌కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మాన్ ప్రధాని మోదీతో 3 గంటల పాటు ఐకానిక్ ఇంటర్వ్యూ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇందులో మోదీ పలు ఆసక్తికర అంశాలు పంచుకున్నారు. ముఖ్యంగా తన జీవితంలోని బాల్య అనుభవాలు, పేదరికం, ప్రజా జీవితంలో తన ప్రయాణం, రాజకీయ జీవితం గురించి మోదీ మాట్లాడారు. తాను ఆర్‌ఎస్ఎస్ కార్యకర్తగా ఉన్న రోజుల గురించి, హిందూ మతం గొప్పతనం గురించి కూడా వివరించారు.

**'బాల్యంలో పేదరికం అనుభవించా కానీ..' ప్రధాని మోదీ**

ఈ పోడ్‌కాస్ట్‌లో ప్రధాని మోదీ తన బాల్య జీవితంలోని పలు సంఘటనలను గుర్తు చేసుకుంటూ.. చిన్నతనంలో పేదరికంలో పెరిగినప్పటికీ, తాను దాని బరువును ఎప్పుడూ అనుభవించలేదని అన్నారు. కష్టాల మధ్య కూడా, తాను ఎప్పుడూ లేమిని అనుభవించలేదని ఆయన గుర్తు చేసుకున్నారు. నాటి విషయాలను ఆయన గుర్తుచేసుకుంటూ.. చిన్న తనంలో తన మామ తనకు తెల్లటి కాన్వాస్ బూట్లు ఎలా బహుమతిగా ఇచ్చాడో, వాటిని స్కూల్లో అరిగిపోయిన చాక్‌పీస్‌తో ఎలా పాలిష్ చేశాడో వంటి విషయాలను పంచుకున్నారు. జీవితంలోని ప్రతి దశను కృతజ్ఞతతో స్వీకరించానని అన్నారు. అలాగే పేదరికాన్ని ఎప్పుడూ పోరాటంగా, బరువుగా చూడలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**మోదీతో ఇంటర్వ్యూ కోసం 45 గంటలు ఉపవాసం ఉన్నాను: లెక్స్ ఫ్రిడ్‌మాన్**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఇంటర్వ్యూ చేయబోతున్నందుకు గౌరవసూచకంగా తాను ఏకంగా 45 గంటలపాటు ఉపవాసం ఉన్నట్లు లెక్స్ ఫ్రిడ్‌మాన్ వెల్లడించాడు. ఆయన కేవలం నీళ్లు మాత్రమే తాగినట్లు తెలిపాడు. తన ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ ఉపవాసంపై తన దృక్పథాన్ని కూడా పంచుకున్నారు. ఇంద్రియాలను పదును పెట్టడంలో, మానసిక స్పష్టతను పెంచడంలో, క్రమశిక్షణను పెంపొందించడంలో ఉపవాసం పాత్రను నొక్కి చెప్పారు. ఉపవాసం అనేది కేవలం భోజనం మానేయడం మాత్రమేకాదని, ఇదొక శాస్త్రీయ ప్రక్రియ అని మోదీ అన్నారు. ఉపవాసం సాంప్రదాయ, ఆయుర్వేద పద్ధతులతో లోతుగా అనుసంధానించబడిందని ఆయన వివరించారు. శరీర నిర్విషీకరణకు సహాయపడటానికి ఉపవాసం ముందు తాను బాగా హైడ్రేట్ అవుతానని ప్రధాని మోదీ తెలిపారు. ఉపవాసం తనను మరింత శక్తివంతం చేస్తుందని, బద్ధకం వీడి మరింత కష్టపడి పనిచేయడానికి ఉపయోగపడుతుందని మోదీ

కాగా జనవరి 19న ఫ్రిడ్‌మాన్ ప్రధాని మోదీతో కలిసి పాడ్‌కాస్ట్ నిర్వహించగా.. మార్చి 16న దానిని విడుదల చేశారు. మోదీని అత్యంత ఆకర్షణీయమైన వ్యక్తి అని ఫ్రిడ్‌మాన్ అభివర్ణించాడు. లెక్స్ ఫ్రిడ్‌మాన్ పాడ్‌కాస్ట్.. డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలు, ఏఐ ద్వారా దేశ పురోగతి వంటి విషయాలను కూడా కవర్ చేసింది. కాగా లెక్స్ ఫ్రిడ్‌మాన్ మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (%వీ×%)లో పరిశోధనా శాస్త్రవేత్త. ఆయన యూట్యూబ్ ఛానెల్‌కి 4.8 మిలియన్ల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. 82 కోట్లకుపైగా వీక్షణలు ఉన్నాయి. 'ది లెక్స్ ఫ్రిడ్‌మాన్ పాడ్‌కాస్ట్' పేరిట అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెస్లా సీఈఓ ఎలోన్ మస్క్, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్, ఫేస్‌బుక్ సహ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్, ఉక్రెనియన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ వంటి ప్రముఖ వ్యక్తులను ఇప్పటి వరకు ఫ్రిడ్‌మాన్ ఇంటర్వ్యూ చేశారు



**లెక్స్ ఫ్రిడ్‌మన్‌తో ప్రధాని మోదీ పాడ్‌కాస్ట్.. తన జీవితంలో ఆర్‌ఎస్ఎస్ పాత్రపై..**

కంప్యూటర్ సైంటిస్ట్ లెక్స్ ఫ్రిడ్‌మన్‌తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా సంభాషించారు. ఇద్దరి మధ్య మూడు గంటల పాటు పాడ్‌కాస్ట్ సాగింది. ఫ్రిడ్‌మన్‌తో జరిగిన ఈ పాడ్‌కాస్ట్‌లో తన చిన్ననాటి జ్ఞాపకాలు, హిమాలయాల్లో గడిపిన కాలం, ప్రజా జీవితంలో తన ప్రస్థానం గురించి వివరించారు ప్రధాని మోదీ. అలాగే ఈ పాడ్‌కాస్ట్‌లోని ప్రధాని మోదీ తన జీవితంపై స్వామి వివేకానంద ప్రభావం ఎంతవరకు ఉందో చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'నా బాల్యంలో తరచుగా గ్రామంలోని గ్రంథాలయానికి వెళ్లేవాడిని, అక్కడ స్వామి వివేకానంద గురించి పుస్తకాలు ఎన్నో చదివాను. ఆయన బోధనలు, స్పీచ్‌లు నా జీవితంపై తీవ్ర ప్రభావాన్ని చూపించాయి' అని ప్రధాని మోదీ అన్నారు. స్వామి వివేకానంద దృష్టిలో నిజమైన సంతృప్తి అంటే వ్యక్తిగత విజయాల నుంచి రాదు.. ఇతరులకు నిస్వార్థ సేవ చేయడం ద్వారానే లభిస్తుందని తెలుసుకున్నట్టు ఆయన చెప్పారు. అంతేకాకుండా స్వామి వివేకానంద జీవితంలో జరిగిన ఓ కథ గురించి వివరించారు ప్రధానమంత్రి మోదీ. తన తల్లి అనారోగ్యంతో ఉందని రామకృష్ణ పరమహంసకు చెబుతారు స్వామి వివేకానంద. అంతేకాకుండా తనకు సాయం చేయమని కోరుతారు. దీనికి రామకృష్ణ పరమహంస బదులిస్తూ.. దేవి కాళి వద్దకు వెళ్లి సహాయం అడగమని సలహా ఇచ్చారు. ప్రపంచానికి అన్నీ ఇచ్చిన దైవాన్ని.. తాను ఎలా సాయం అడగాలని అనుకుంటారు వివేకానంద. తద్వారా మానవాళికి సేవ చేయడం దైవభక్తికి అత్యున్నత రూపం అని గ్రహించారు వివేకానంద.

**తన జీవితంలో ఆర్‌ఎస్ఎస్ పాత్ర..**

ఆర్‌ఎస్ఎస్.. తన జీవితంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. వారితో తనకున్న భాగస్వామ్యం అద్భుతమైనదిగా అభివర్ణించారు. ఆ సంస్థతో తనకున్న లోతైన సంబంధాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిబింబించారు. ఆర్‌ఎస్ఎస్ నుంచి తన జీవిత పరమార్థం, నిస్వార్థ సేవా విలువలను పొందడం తన అదృష్టమని ప్రధాని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్‌ఎస్ఎస్ ఇంతలా అభివృద్ధి చెందటాన్ని ఆయన ప్రశంసించారు. దేశవ్యాప్తంగా ఆర్‌ఎస్ఎస్ పెద్ద ఎత్తున విద్య, ఆరోగ్య సంరక్షణ సేవలను ఎలా అందిస్తోందో ప్రధానమంత్రి హైలైట్ చేశారు. వామపక్ష కార్మిక సంఘాలు, ఆర్‌ఎస్ఎస్ అనుబంధ కార్మిక సంఘాల మధ్య వ్యత్యాసాన్ని ఆయన ఎత్తి చూపారు.

# హైపర్‌లూప్ 'పాడ్'.. అరగంటలో 350 కిలోమీటర్ల ప్రయాణం

**చెన్నై:** భూమి మీద విమాన వేగంతో ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చే హైపర్‌లూప్ ప్రాజెక్టుపై కీలక ప్రకటన చేశారు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్. ఆసియాలో అతి పొడవైన హైపర్‌లూప్ ట్యూబ్ (410 మీ) త్వరలో అందుబాటులోకి రానుందన్నారు. ఇదే సమయంలో 'పాడ్'(రైలు బోగీ) నమూనాకు సంబంధించిన ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తాజాగా ఐఐటీ మద్రాస్‌లోని హైపర్‌లూప్ ట్రాప్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ సహాయంతో అభివృద్ధి చేస్తున్న హైపర్‌లూప్ ట్యూబ్ పరిశీలించారు. అనంతరం, ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'భారత్‌లో త్వరలోనే ప్రపంచంలోనే అతి పొడవైన హైపర్‌లూప్ ట్యూబ్ అవుతుంది. దీని పొడవు 410 మీటర్లు ఉంటుంది. రానున్న కాలంలో మరో 40 మీటర్లు పొడగిస్తాం. ఆసియాలోనే అతి పొడవైన హైపర్‌లూప్ ఇది. హైపర్‌లూప్ రవాణా కోసం స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి అభివృద్ధి చేశాం.




ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్న హైపర్‌లూప్ రవాణా సాంకేతికత ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షల్లో మంచి ఫలితాలను ఇచ్చింది. త్వరలోనే అందుబాటులోకి వస్తుందనుకుంటున్నాం' అని అన్నారు. మరోవైపు.. మంత్రి అశ్విని వైష్ణవ్ ట్విట్టర్ వేదికగా.. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వీడియోను విడుదల చేశారు. హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్‌ను రైల్వే మంత్రిత్వశాఖ తోడ్పాటుతో మద్రాస్ ఐఐటీ అభివృద్ధి చేసింది. ఈ తరహా రవాణా వ్యవస్థ సాకారమైతే 350 కిలోమీటర్ల దూరంలోని గమ్యస్థానాన్ని అరగంటలోపే చేరుకోవచ్చు.

హైపర్‌లూప్‌ను ఐదో రవాణా విధానంగా అభివర్ణిస్తారు. హైపర్‌లూప్ టెక్నాలజీలో హైపర్‌లూప్ అనేది ఓ ప్రత్యేక నిర్మాణం. బాహ్యంగా అంటే రైలు మార్గంపై గానీ.. రైలుకు వెలుపల గానీ ఎటువంటి గాలి అసలుండదు. ఈ హైపర్ లూప్ వాక్యూం రూపంలో ఉన్న గొట్టాలలో ప్రయాణిస్తుంది. దీని కారణంగా దాని మీద ఏరోడైనమిక్ ప్రభావం ఉండదు. అంటే ఏ విధమైన బాహ్యపరమైన ఒత్తిడి రైలుపై గానీ.. దాని వేగంపై గానీ ప్రభావం చూపే అవకాశం లేదు. ఈ కారణంగానే హైపర్ లూప్ టెక్నాలజీలో రైలు అత్యంత వేగంగా ప్రయాణిస్తుందనేది ఓ సిద్ధాంతం. వీటిలో రైలు బోగీలను పోలిన పాడ్‌లు ప్రయాణిస్తాయి. సాధారణంగా భూమిపై ప్రయాణించే వాహనాలకు గాలి అనేది పెద్దగా ఆటంకం. దానివల్ల అవి ఒక పరిమితికి మించిన వేగంతో రోడ్డుపై వెళ్లడం సాధ్యంకాదు. కానీ గాలి పీడనం బాగా తక్కువగా ఉండే హైపర్ ల్యూబ్ ట్యూబ్‌లోకి బోగీని ప్రవేశపెడితే, దాని వేగంగా వెళ్లొచ్చు. గంటకు వెయ్యి కిలోమీటర్ల వేగాన్ని ఇవి అందుకునే వీలుందని చెబుతున్నారు.

## లీలావతి ఎవరు?

## ఆమె పేరుతో ఉన్న ఆస్పత్రి ఎందుకు చిక్కుల్లో పడింది?

**ముంబై:** మహానగరం ముంబైలోని సుప్రసిద్ధ లీలావతి హాస్పిటల్ గురించి ఎప్పుడో ఒకప్పుడు వినేవుంటారు. ముంబైలోని ప్రముఖులైవరైనా అనారోగ్యానికి గురైనప్పుడు లీలావతి ఆస్పత్రిలో చేరారనే వార్తలను మనం అప్పుడప్పుడూ వినేవుంటాం. ఇటీవల బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ కత్తిపోట్లకు గురైనప్పుడు, ఆయనను చికిత్స కోసం లీలావతి ఆస్పత్రిలోనే చేర్చారు. ఇప్పుడు ఈ ఆస్పత్రి మరోసారి వార్తల్లో నిలిచింది. దీనిని నడుపుతున్న ఛారిటబుల్ ట్రస్ట్ అవినీతికి పాల్పడిందనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఈ ఛారిటబుల్ ట్రస్ట్ ఇటీవల.. ఇదే ట్రస్ట్‌కు చెందిన మాజీలు, సంబంధిత వ్యక్తులు రూ. 1,500 కోట్లకు పైగా నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించింది. ఈ ఉదంతంలో లీలావతి కీర్తిలాల్ మెహతా మెడికల్ ట్రస్ట్ (ఎల్‌కేఎంఎంటీ)తో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)లు వేర్వేరుగా బాంద్రా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాయి. ప్రముఖ వజ్రాల వ్యాపారవేత్త కీర్తిలాల్ మెహతా తన భార్య లీలావతి మెహతా పేరు మీద ఈ ఆసుపత్రిని నిర్మించారు. ఇందుకోసం ఆయన లీలావతి కీర్తిలాల్ మెహతా మెడికల్ ట్రస్ట్‌ను నెలకొల్పారు. లీలావతి ఆస్పత్రికి 1997లో పునాది వేశారు.




ముంబైలో మెరుగైన ఆరోగ్య సేవలను అందించడమే లక్ష్యంగా ఈ ఆస్పత్రి ఏర్పాటయ్యింది. దీనిలో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన యంత్రాలు, శిక్షణ పొందిన సిబ్బంది ఉన్నారు. కీర్తిలాల్ మెహతా 2002లో అనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆయన సోదరుడు విజయ్ మెహతా ట్రస్ట్ పగ్గాలు చేపట్టారు. 2006లో విజయ్ మెహతా తన కొడుకు, మేనల్లుళ్లను అక్రమంగా ట్రస్టీలుగా చేసి, కిషోర్ మెహతాను శాశ్వత ట్రస్టీ పదవి నుంచి తొలగించారనే ఆరోపణలు వినిపించాయి. అయితే 2016లో కిషోర్ మెహతా తిరిగి ట్రస్టీ అయ్యారు. ఆయన ఈ బాధ్యతలను ఎనిమిది సంవత్సరాలు పాటు నిర్వహించారు. 2024లో కిషోర్ మెహతా మరణానంతరం అతని కుమారుడు ప్రశాంత్ మెహతా శాశ్వత ట్రస్టీగా మారి, ఆసుపత్రి ఆర్థిక రికార్డులను ఆడిట్ చేయించారు. ఈ నేపథ్యంలో పలు అక్రమాలు వెలుగు చూశాయి. ఇప్పుడు దీనిపై దర్యాప్తు జరుగుతోంది.

## పుట్టిన ఏడాదికే తల్లి వెంటే జైలుకు పసిబిడ్డ.. పాపం ఈ చిన్నారికి ఎంత కష్టమొచ్చిందో



**బెంగళూరు :** ప్రసవించిన 14రోజులకే అనివార్య కారణాలతో రూ.60వేలకు విక్రయమైన ఏడాది వయస్సున్న పసిబిడ్డ ప్రస్తుతం తల్లితో పాటు జైలు చేరిన విషాదం ఘటన కర్ణాటకలో చోటు చేసుకుంది. బళ్లారి గౌతం నగర్ నివాసి యల్లమ్మ గతేడాది ఫిబ్రవరిలో బీఎంసీఆర్‌సీలో పసిబిడ్డకు జన్మనించింది. ఈమె భర్త చనిపోయాడు. తనకు ఆ బిడ్డ వద్దని రూపనగుడి రోడ్డు నివాసి నవీన్ కుమార్‌కు రూ.60వేలకు విక్రయించింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బాలలరక్షణ శాఖ సహాయ వాణికి గత ఆగస్ట్ 5న సమాచారం రావడంతో వారు బళ్లారి గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు జరిపి పసిబిడ్డను ఆంధ్రప్రదేశ్‌లోని ఆలూరు నుంచి తీసుకొచ్చారు. బిడ్డను కొనుగోలు చేసిన నవీన్ కుమార్, విక్రయించిన బిడ్డ తల్లి యల్లమ్మను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆ బిడ్డను బళ్లారి జైల్లో ఉన్న సొంత తల్లి వద్దకే చేర్చారు. ఈ కేసులో విక్రయించిన,కొనుగోలు చేసిన వారికి 10ఏళ్ల శిక్ష ఉంటుంది. కోర్టులో నేరం రుజువైతే తల్లితో పాటు బిడ్డ కూడా శిక్ష అనుభవించాలా? లేక బాలల రక్షణ శాఖలోని అమ్మఒడి ఆశ్రమంలో ఉంటుందా? అనే సందేహం తలెత్తుతోంది. కాగా, తల్లి వద్దు అనుకున్న బిడ్డను సంతానం లేని దంపతులు గత ఏడాది నుంచి పెంచి పోషించి తల్లి ప్రేమకు నోచుకునేలా చేసిన ఆ తల్లిదండ్రులకే దత్తత ఇస్తే బాగుంటుందని సమాజ శ్రేయోభిలాషులు అభిప్రాయపడ్డారు.

## మిజోరం వండర్ కిడ్‌కి అమిత్ షా స్పెషల్ గిఫ్ట్




**మిజోరాం:** ఈశాన్య రాష్ట్రాల్లో పర్యటిస్తున్న కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా.. ఓ చిన్నారికి గిటార్‌ను బహుమతిగా ఇచ్చారు. శనివారం మిజోరాంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ సమయంలో ఏడేళ్ల చిన్నారి ఎస్తేర్ లాల్దుహమ్మి హనామ్టే వందేమాతరాన్ని పాడింది. ఆ చిన్నారిని అభినందిస్తూ గిటార్‌ను బహుమతిగా ఇచ్చారు. ఆ చిన్నారిని "వండర్ కిడ్"గా అభివర్ణించిన అమిత్ షా.. భారత్‌పై ప్రేమ మనల్ని ఏకం చేసిందన్నారు. "చిన్నారి ఎస్తేర్ వందేమాతరాన్ని పాడి నా హృదయాన్ని కదిలించింది.. ఏడేళ్ల చిన్నారికి దేశంపై ఉన్న ప్రేమ తన పాటలో కనిపించింది' అంటూ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఆ చిన్నారి పాట వీడియోను కూడా ఆయన పంచుకున్నారు. కాగా, 2020లో 'మా తుజే సలామ్' పాట వీడియోతో అందరి దృష్టిని ఆకర్షించిన ఎస్తేర్.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆమె అనేక అవార్డులను కూడా అందుకుంది.

## లక్కీ భాస్కర్ స్ఫూర్తితో భారీ మోసం.. కానీ చివరకు..



సత్యదేవ్ హీరోగా నటించిన జీబ్రా సినిమాలో హీరో, హీరోయిన్, హీరో ఫ్రెండ్ ముగ్గురు కలిసి కస్టమర్ల బ్యాంకు ఖాతాల్లోంచి తెలివిగా డబ్బు కొట్టేస్తారు. దొరికిపోయే అవకాశం ఉండటంతో ఆ డబ్బుని మళ్లీ కస్టమర్ల ఖాతాల్లోకి పంపించేస్తారు. నేరం బయటపడకుండా తప్పించుకుంటారు. లక్కీ బాస్కర్ సినిమాలో హీరో బ్యాంకులోంచి డబ్బులు కొట్టేసి, అక్రమ వ్యాపారాలు చేస్తుంటాడు. సమయానికి డబ్బుల్ని మళ్లీ బ్యాంకులో జమ చేస్తుంటాడు. సినిమా చివరి వరకు పోలీసులకు దొరకడు. అయితే, నిజ జీవితంలో మాత్రం ఓ బ్యాంకు ఉద్యోగి నేరం చేసి, పోలీసులకు పట్టుబడిపోయింది. ఓ ప్రముఖ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆమె ఓ వృద్ధ జంటను మోసం చేసింది. వారి దగ్గరినుంచి పక్కా ప్లాన్ ప్రకారం లక్షల రూపాయల డబ్బులు కొట్టేసింది. తర్వాత పాపం పండి దొరికిపోయింది. ఉద్యోగం పోవటమే కాదు.. జైలు పాలయ్యే పరిస్థితి వచ్చింది.

**పక్కా ప్లాన్‌తో మోసం..**

మేఘన అనే మహిళ బెంగళూరులోని ఓ ప్రముఖ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తోంది. గిరినగర్‌లో ఆ బ్యాంకు ఉంది. అదే ప్రాంతానికి చెందిన వృద్ధ జంటకు ఆ బ్యాంకులో జాయింట్ అకౌంట్‌తో పాటు, ఎఫ్‌డీ కూడా ఉంది. బ్యాంకు ఖాతా లావాదేవీలకు సంబంధించి మేఘన వృద్ధురాలికి సాయం చేస్తూ ఉండేది. ఆ వృద్ధురాలు తన కుటుంబానికి సంబంధించిన ప్రతీ విషయాన్ని మేఘనకు చెబుతూ ఉండేది. చామరాజపేట్‌లోని తమ ఇళ్లు అమ్మబోతున్నట్లు, పెద్ద మొత్తంలో డబ్బు రాబోతున్నట్లు ఆ వృద్ధురాలు చెప్పింది. కొద్దిరోజుల తర్వాత వృద్ధురాలి బ్యాంకు అకౌంట్‌లో కోటి రూపాయలు డిపాజిట్ అయింది. ఆ డబ్బుపై మేఘన కన్నుపడింది. భర్త, స్నేహితులతో కలిసి ఆ డబ్బులో కొంత భాగం కొట్టేయాలని ప్లాన్ చేసింది. ఆ వృద్ధురాలు బ్యాంకుకు వెళ్లినపుడు.. బాండ్స్ ఎక్స్‌పేర్ అయిపోయాయని మేఘన చెప్పింది. కొత్త బాండ్లు కొనడానికి కొన్ని డాక్యుమెంట్లు కావాలని అంది. మరుసటి రోజు వృద్ధురాలి ఇంటికి వెళ్లి వారి అకౌంట్‌లోని డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయానికి అవసరమైన అన్ని డాక్యుమెంట్లను తీసుకుంది. అవసరమైన చోట సంతకాలు పెట్టించుకుంది. ఆ తర్వాత 50 లక్షల రూపాయల్ని వేరే అకౌంట్‌కు పంపుకుంది. ఓ రోజు వృద్ధ దంపతులు అకౌంట్‌లో ఉన్న డబ్బులు చెక్ చేసుకున్నారు. 50 లక్షలు తక్కువగా ఉన్నాయి. ఆ డబ్బులు మొత్తం 13వ తేదీన వేరే అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ అయినట్లు తెలిసింది. దీంతో అనుమానం వచ్చిన వృద్ధురాలు బ్యాంకుకు వెళ్లింది. మేఘనను నిలదీసింది. 'మీరు చెప్పినట్లే డబ్బులు వేరే వాళ్లకు ట్రాన్స్‌ఫర్ చేశా'అంటూ బుకాయించింది. మోసపోయామని గుర్తించిన ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మేఘనను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది. విలాసాలకు అలవాటు పడ్డ ఆమె ఇలా మోసానికి పాల్పడ్డట్టు తేలింది. లక్కీ బాస్కర్ సినిమా స్ఫూర్తితో డబ్బు కొట్టేసినట్లు మేఘన చెప్పింది. తనకు డబ్బు కొట్టేసే ఉద్దేశం లేదని,వ్యాపారంలో డబ్బులు పెట్టి, మళ్లీ తిరిగి ఇచ్చేదామనుకున్నానని చెప్పింది. పోలీసులు ఆ మొత్తం డబ్బును సీజ్ చేశారు.

# రేవంత్ రెడ్డి.. నీకు ఇదేం అలవాటు



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతిపక్ష నేతల బట్టలు ఊడదీసే ఫాంటసీ ఏంటో అర్థం కావడం లేదని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఏం చూద్దామని అలా మాట్లాడుతున్నారో తెలియడం లేదని ఎద్దేవా చేశారు. చట్ట సభల్లో ముఖ్యమంత్రి మాట్లాడే భాష ఇదేనా అంటూ మండిపడ్డారు. మరో కేసీఆర్‌లా రేవంత్ రెడ్డి తయారయ్యారని ఆగ్రహించారు.

**అరెస్టు ఎప్పుడు..**

ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. "తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కేసీఆర్ కుటుంబంపై రేవంత్ అవినీతి ఆరోపణలు చేశారు. ఆ ఆరోపణలు ఎప్పటివరకూ బయట పెడతారో ఆయన డేట్ చెప్పాలి. కాళేశ్వరం అవినీతి, ధరణి, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేస్ అంశాలపై చర్యలేవి. కేసీఆర్ అవినీతి చేసిన లక్షల కోట్లను ఎందుకు వెనక్కి తేలేకపోతున్నారు. కేసీఆర్ అవినీతి సొమ్మును వెనక్కి తెస్తారని ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. కల్వకుంట్ల కుటుంబసభ్యులను అరెస్ట్ చేస్తా, బొక్కలో వేస్తానని రేవంత్ చెప్పారు. కానీ ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. కాంగ్రెస్ సర్కార్ హామీల ఎగవేత, సమాధానాల దాటవేత అన్న ధోరణి ప్రదర్శిస్తోంది.

**చర్చకు సిద్ధమా?**

ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. " తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఏకపాత్రాభినయం చూశాం. రేవంత్ తన కాలేజీ రోజుల్లో ఇలాంటి ఏకపాత్రాభినయం చేసినట్లు ఉన్నారు. నేను గవర్నర్ ప్రసంగంపై ప్రశ్నిస్తే ఎక్కడా సమాధానం చెప్పకుండా దాటవేశారు. జవాబులు చెప్పకుండా కేవలం ఎదురుదాడి చేయడమే కనిపించింది. పస లేని, మ్యాటర్ లేని ఏకాపాత్రాభినయం మాత్రమే రేవంత్ చేశారు. శాసనసభలో ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఏ హామీలు గెలిపించాయో.. ఆ గ్యారెంటీలకే చట్టబద్ధత లేకుండా పోయింది. శాసనసభ ఇంకా మరికొన్ని రోజులు కొనసాగుతుంది. ఆరు గ్యారెంటీలు, ఇచ్చిన హామీలు, అభివృద్ధి అంశాలపై చర్చకు సిద్ధమా?. తెలంగాణ ప్రజలకు ముఖం చూపించలేని దుస్థితిలో రేవంత్ సర్కార్ ఉంది. అభివృద్ధిని ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయా?, ఇంకెవరైనా అడ్డుకుంటున్నారా? అనేది రేవంత్ చెప్పాలి.

**మ్యాచ్ ఫిక్సింగ్ జరిగింది..!**

రుణమాఫీ పూర్తి చేశామని గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించారు. నిర్మల్ జిల్లాలో ఏ గ్రామానికి వెళ్లయినా సరే రుణమాఫీ పూర్తయిందని నిరూపిస్తే ఎంతటి శిక్షకైనా నేను సిద్ధం. మేనిఫెస్టోలో పెట్టని ఫ్యూచర్ సిటీ, కొడంగల్ డెవలప్మెంట్, మూసీ ప్రక్షాళన, హైడ్రా అంశాలను ఎందుకు ఎత్తుకున్నారు. లంకె బిందెల కోసమా?. మీ ఆస్థాన గుత్తేదారుల జేబులు నింపే శ్రద్ధ పేదలకు మంచి చేసేందుకు లేదా?. కాంగ్రెస్, బీఆర్ఎస్ డూప్ ఫైట్ చేస్తున్నాయి. బీఆర్ఎస్ నేతను శాసనసభ నుంచి బహిష్కరించి దానిపైకి చర్చ డైవర్ట్ చేస్తున్నారు. మీ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరగలేదంటే ఎలా?. దుబాయ్‌లో కేటీఆర్ ఏం చేశారో రికార్డులు ఉన్నాయన్నారు. వాటిని బయటపెట్టి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. మళ్లీ నేనే ముఖ్యమంత్రి అవుతానని రేవంత్ చిట్ చాట్?లో చెప్పారట. అంటే ఆయనకు నమ్మకం లేక అలా చెప్పారేమో. మంత్రులు ఆయన్ను ప్రశాంతంగా ఉండనివ్వడం లేదని ఇక్కడే అర్థమవుతోంది. మరో ఐదేళ్లు కాదు.. ఈ ఐదేళ్లయినా సీఎంగా ఉంటారో లేదో చూసుకోండి. రేవంత్ ముందు ఆయన పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులను సరిగ్గా కాపాడుకోవాలని" అన్నారు.

# కాంగ్రెస్ ముసుగులో ఉన్న బీజేపీ మనిషి రేవంత్

-మొదటిపేజీ తరువాయి

పరువుపోతుందన్నారు. అలాగే, అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ అని అన్నారు. కాంగ్రెస్ ముసుగులో ఉన్న బీజేపీ మనిషిలా రేవంత్ సభలో మాట్లాడారని ఆరోపించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌కు సంస్కారం ఉందా?. కేసీఆర్‌ను మార్చురీకి పంపాలని ఆయన మాట్లాడుతున్నారు. కేసీఆర్ చావును కోరుకుని అనుచిత వ్యాఖ్యలు చేసి.. మళ్లీ మాట మార్చి బీఆర్ఎస్ పార్టీని అన్నట్టుగా చెప్పారు. ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని కేసీఆర్‌కు క్షమాపణలు చెప్పాలి. కేసీఆర్ పెద్ద మనసుతో క్షమిస్తారు. రేవంత్ భాష వలన తెలంగాణ పరువుపోతుంది. అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి. గతంలో ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్.. ఇప్పుడు ఎల్ఆర్ఎస్ కట్టాలని పేదలను వేధిస్తోంది. ఫార్మా సిటీ భూముల విషయంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వారి భూములు తిరిగి ఇస్తామని రైతులకు చెప్పారు. ఫోర్త్ సిటీ అని మరో 15వేల ఎకరాలు సేకరణ చేస్తున్నారు. మరి ఇప్పుడు కాంగ్రెస్ నేతలను ఏమనాలి. ఫార్మా సిటీ భూములు తిరిగి రైతులకు ఇవ్వాలి. లేకపోతే ఫార్మా సిటీ నిర్మాణం చేసి యువతకు ఉద్యోగాలు కల్పించండి. కాంగ్రెస్ ముసుగులో ఉన్న బీజేపీ మనిషిలా నిన్న రేవంత్ సభలో మాట్లాడారు. మోదీ మంచోడు.. కిషన్ రెడ్డి చెడ్డ వ్యక్తి అని రేవంత్ అంటాడు. అటు రాహుల్ గాంధీ మాత్రం మోదీ చెడ్డ వ్యక్తి అని అంటాడు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగులు రేవంత్ సర్కార్‌ను బండకేసి కొట్టారు. 15 నెలలకే రాష్ట్రానికి ఈ ప్రభుత్వం భారమైంది.

**రేవంత్‌కు సవాల్..**

రేవంత్ రెడ్డి నీకు సవాల్ విసురుతున్నా. మధిరకు పోదామా? కొడంగల్ పోదామా? సిద్దిపేట పోదామా? ఏ ఊరుకు పోదాం?. సంపూర్ణ రుణమాఫీ జరిగింది అంటే ముక్కు నేలకు రాస్తా.. లేదంటే మీరు రాయండి. ప్రజలకు క్షమాపణ చెప్పండి. ఎప్పటిలోగా సంపూర్ణ రుణమాఫీ చేస్తావో చెప్పు రేవంత్' అని ప్రశ్నించారు.

**నీ దాకా వస్తే కానీ నొప్పి తెల్వదా..?**

సీఎం రేవంత్ రెడ్డి బూతు ప్రసంగాలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోవాలని హరీశ్‌రావు సూచించారు. ఇంకా రేవంత్ రెడ్డి భాష గురించి మాట్లాడారు. ఆ బూతులు వినడానికే ఒళ్లు జలదరిస్తోంది. ఈ రాష్ట్రంలో తానే పెద్ద నీతిమంతుడిలా మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి. ఈ రకంగా మాట్లాడితే మంచిదేనా అని అంటున్నారు. ఈ బూతులకు ఆద్యుడెవరు..? నువ్వు కాదా..? జర్నలిస్టులను పట్టుకుని బట్టలిప్పదీసి రోడ్డుమీద కొడుతాం అని సంస్కారహీనంగా మాట్లాడినవ్. రేవంత్ రెడ్డి భాష జుగుప్సాకరంగా ఉంది. ఆ బూతులు వింటే పిల్లలు చెడిపోతున్నారు అని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డి నీ భార్యాబిడ్డలే మనషులా..? ఎదుటి వారికి భార్యాబిడ్డలు, అక్కాచెల్లెళ్లు, కుటుంబ సభ్యులు ఉండరా..? నీ దాకావస్తే కానీ నొప్పి తెల్వదా..? గతంలో కేసీఆర్‌ను పట్టుకుని కాల్చి పారేయాలని మాట్లాడినవ్. ప్రగతి భవన్‌ను పేల్చేయాలని మాట్లాడినవ్. నీ బూతులు నా నోటితో చెప్పలేను. ఆ బూతులు మాట్లాడితే నా నాలుక ఖరాబ్ అయితది. గతంలో పచ్చి బూతులు మాట్లాడిన నువ్వు.. నిన్ననేమో అట్ల అంటర.. ఇట్ల అంటర అని నీతులు మాట్లాడుతున్నవ్. బాడీ షేమింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్ నువ్వు కదా..? కేటీఆర్ కుమారుడిని పట్టుకుని నోటికొచ్చినట్టు మాట్లాడినవ్ కదా..? నా ఎత్తు పొడవు గురించి కూడా అడ్డమైన కూతలు కూసినవ్ కదా..? అసలు బాడీ షేమింగ్‌కు రాజకీయాల్లో అవసరం ఉంటదా..? ఏం మాట్లాడుతున్నావో నీకు తెలుస్తుందా..? అసలు నువ్వు మనిషవా..? పశువువా..? అన్నం తినేటోడు అయితే ఇట్ల మాట్లాడడు. రాజకీయాలను కలుషితం చేసింది నువ్వు. వంద ఎలుకలను తిన్న పిల్లి.. నేను శాఖహారిని అన్నట్టు బూతులకు బ్రాండ్ అంబాసిడర్ నువ్వు.. ఇవాళ నీతి సూత్రాలు వల్లిస్తే ఎట్ల రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

**కాంగ్రెస్ ముసుగులో ఉన్న బీజేపీ మనిషి రేవంత్**

ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న రేవంత్ భాష వల్ల తెలంగాణ పరువుపోతున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తిట్ల పోటీ పెడితే రేవంత్ రెడ్డికే మొదటి బహుమతి వస్తుందని సెటైర్లు వేశారు. కాంగ్రెస్ ముసుగులో ఉన్న బీజేపీ మనిషిలా సభలో మాట్లాడారని మండిపడ్డారని చెప్పారు. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీలో రేవంత్ వ్యాఖ్యలకు కౌంటరిచ్చారు. సీఎం రేవంత్‌కు అసలు సంస్కారం ఉందా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను మార్చురీకి పంపాలన్నారని, కేసీఆర్ చావును కోరుకుని అనుచిత వ్యాఖ్యలు చేసి.. మళ్లీ మాట మార్చి బీఆర్ఎస్ పార్టీని అన్నట్టుగా చెప్పారన్నారు. వ్యక్తిత్వహననానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని కేసీఆర్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పెద్ద మనసుతో క్షమిస్తారన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని పదేండ్లు నంబర్ వన్‌గా నిలిపారన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచారని వెల్లడించారు.

రేవంత్ రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడరని విమర్శించారు. గతంలో ఎస్ఆర్ఎస్ ఉచితంగా చేయాలన్న కాంగ్రెస్.. ఇప్పుడు డబ్బులు కట్టాలని పేదలను వేధిస్తున్నదని మండిపడ్డారు. ఫార్మా సిటీ భూముల విషయంలో తాము అధికారంలోకి వస్తే వారి భూములు తిరిగి ఇస్తామని రైతులకు చెప్పారని, ఇప్పుడు ఫోర్త్ సిటీ పేరుతో మరో 15 వేల ఎకరాలు సేకరిస్తున్నారని ధ్వజమెత్తారు. మరి ఇప్పుడు కాంగ్రెస్ నేతలను ఏమనాలన్నారు. ఫార్మా సిటీ భూములను తిరిగి రైతులకు ఇవ్వాలని, లేకపోతే ఫార్మా సిటీ నిర్మాణం చేసి యువతకు ఉద్యోగాలు కల్పించండి.

అసెంబ్లీలో మాట్లాడిన తీరునుబట్టి కాంగ్రెస్ ముసుగువేసుకున్న బీజేపీ వ్యక్తి రేవంత్ అని నిన్న బయటపడిందని చెప్పారు. శనివారం నాటి రేవంత్ ప్రసంగం అంతా మోదీని ప్రసన్నం కోసమేనన్నారు. మోదీ మంచోడు.. కిషన్ రెడ్డి చెడ్డోడని రేవంత్ అంటారని, అటు రాహుల్ గాంధీ మాత్రం మోదీ చెడ్డ వ్యక్తి అని అంటారని చెప్పారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగులు రేవంత్ సర్కార్‌ను బండకేసి కొట్టారని, 15 నెలలకే రాష్ట్రానికి ఈ ప్రభుత్వం భారమైందని ధ్వజమెత్తారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమీ మీ పనితనానికి నిదర్శనమన్నారు.

రుణమాఫీపై కూడా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ రెండు విడుతల్లో కలిపి రూ.28 వేల కోట్లు మాఫీ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది రూ.18 వేల కోట్లు మాత్రమేనన్నారు. సంపూర్ణ రుణమాఫీ జరిగినట్లు నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని, లేదంటూ మీరు ముక్కు నేలకు రాయాలని సవాల్ విసిరారు. మధిరకు పోదామా.., కొడంగల్ పోదామా, సిద్దిపేట పోదామా.. ఏ ఊరుకు పోదామో చెప్పాలన్నారు. ఎప్పటిలోగా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలన్నారు. జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి ఏకపక్షంగా సస్పెండ్ చేశారని విమర్శించారు.

**రేవంత్‌ను దించే దాకా.. కేసీఆర్‌ను సీఎం చేసే దాకా.. పోటీ పడి పని చేస్తాం : హరీశ్‌రావు**

ఈ రాష్ట్రానికి శనిలాంటి సీఎం రేవంత్ రెడ్డిని దించేదాకా.. కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసేదాకా నేను, కేటీఆర్ పోటీ పడి పని చేస్తామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తేల్చిచెప్పారు. మా మధ్య ఎలాంటి కుమ్ములాటలు లేవు అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. ప్రతిపక్ష పదవి కోసం నేను కేటీఆర్ కొట్లాడుతున్నామట. మేం ఉద్యమకారులం. కేసీఆర్ ఆదేశాలతోని మంత్రి పదవికి రాజీనామా చేశాను. రెండుసార్లు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశాను. కేసీఆర్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే క్రమశిక్షణ గల కార్యకర్తలం మేమిద్దరం. నీకు అలవాటు.. కాంగ్రెస్ పార్టీలో చేరి ఒక్కొక్కరిని తొక్కుకుంటూ, సీనియర్ల మీద సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టి.. రూ. 50 కోట్లకు పదవి కొనుక్కున్నవ్. ఈ విషయం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పిందే అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

అడ్డదారిన, దొడ్డిదారిన పదవులను కొనుక్కోవడం నీకు అలవాటు రేవంత్ రెడ్డి. మాకు అలవాటు లేదు. మేమిద్దరం పోటీ పడుతాం.. శనిలా ఈ రాష్ట్రానికి పట్టిన నీ పీడను తొలగించడానికి, నిన్ను దించడానికి పోటీ పడుతాం. పదవుల కోసం పోటీ పడం. ఈ రాష్ట్ర ప్రజలకు మేలు చేయడం కోసం, న్యాయం చేయడం కోసం, నీవు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేదానికి పోటీ పడుతాం. నీ ముక్కు పిండి మహాలక్ష్మి పథకం కింద 2500 ఇప్పించేందుకు నీ వెంట పడుతం. రైతు రుణమాఫీ పూర్తయ్యేదాక నీ వెంట పడుతాం. రైతుబంధు వేసే దాకా పోటీ పడి నీ వెంట పడుతాం. మాకు కుమ్ములాటలు లేవు.. దింపుడుకళ్లం ఆశలు పెట్టుకోకు. వి ఆల్ ఆర్ వన్.. బీఆర్ఎస్ నాయకులది, కార్యకర్తలది ఒకే మాట, ఒకే బాట.. మా మాట కేసీఆర్ మాట.. మా బాట కేసీఆర్ బాట. మా అందరి ఆశయం తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయడమే. నువ్వు దింపుడకళ్లం ఆశలు పెట్టుకోకు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. స్టేట్ ఫ్యూచర్ గురించి ఆలోచించేవాడివి ఇలాంటి పనులు చేయవు. ఇలాంటి వెకిలి మాటలు మాట్లాడవు. కమీషన్ల కోసం బిల్లులు ఇస్తివి. కానీ మెయింటెనెన్స్‌కు డబ్బులు ఇవ్వక పంటలు ఎండబెడుతున్నవ్. ఇదేనా స్టేట్ ఫ్యూచర్. ఇదేనా నీకుండే బాధ్యత. స్టేట్ ఫ్యూచర్ పట్ల కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి బాధ్యత ఉంది. తలసరి ఆదాయంలో, విద్యుత్ వినియోగంలో, వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణను నంబర్ వన్ చేశాం. ప్రతి ఇంటికి తాగునీరు అందించి దేశానికి ఆదర్శంగా నిలిచాం. మాకు స్టేట్ ఫ్యూచర్ పట్ల బాధ్యత ఉంది కాబట్టి మేం పని చేశాం. మీకు బాధ్యత లేదు కనుక అగ్గిపెట్టెల్లాగా ప్రాజెక్టులు కూలిపోతున్నయ్, నీ నిర్లక్ష్యం వల్ల పంటలు ఎండిపోతున్నయ్, రైతుల, చేనేత, ఆటో కార్మికులు రోజుకు ఒకరు పిట్టల్లా రాలిపోతున్నారు.. అన్ని చిల్లర మాటలు మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

**లక్షా 62 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది బీఆర్ఎస్.. తేల్చిచెప్పిన హరీశ్‌రావు**

బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షా 62 వేల ఉద్యోగాలు ఇచ్చిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తేల్చిచెప్పారు. శాఖల వారీగా లెక్కలు చెప్పేందుకు నేను సిద్ధం. దమ్ముంటే అసెంబ్లీలో చర్చ పెట్టు అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదని రేవంత్ రెడ్డి చెప్పిండు. ఐయామ్ రెడీ.. ఉద్యోగాల భర్తీపై ఒక రోజు అసెంబ్లీలో చర్చ పెట్టు. ఒక లక్షా 62 వేల ఉద్యోగాలు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చింది. డిపార్ట్‌మెంట్ల వారిగా లెక్క చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నా. కేసీఆర్ సాధించిన గొప్ప విజయం 95 శాతం లోకల్ రిజర్వేషన్లు. ఇవాళ గ్రూప్-1, 2, 3 పోస్టుల భర్తీలో అచ్చంగా తెలంగాణ పిల్లలకు ఉద్యోగాలు వస్తున్నాయంటే అది బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఫలితం. కేసీఆర్ దూరదృష్టితో చేసిన ఫలితం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇవాళ నువ్వు 57 వేల ఉద్యోగాలు ఇచ్చిన అంటవు. అసలు నువ్వు ఇచ్చింది ఆరేడు వేలు మించదు. కేవలం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు ఇచ్చిండు.. ఉద్యోగాల కల్పన విషయంలో రేవంత్ రెడ్డి బోగస్ మాటలు మాట్లాడుతున్నరు. నువ్వు, రాహుల్ గాంధీ అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీకి వెళ్లి తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. మరి ఏమయ్యాయి ఈ రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు. ఈ రాష్ట్ర నిరుద్యోగ యువతకు క్షమాపణ చెప్పాలి. నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రియాంక గాంధీతో చెప్పించి ఎగ్గొట్టినందుకు క్షమాపణ చెప్పు. జాబ్ క్యాలెండర్‌ను జాబ్ లెస్ క్యాలెండర్‌గా మార్చినవ్.

## ఓటమి భయంతోనే తమిళనాడులో కొత్త డ్రామా

-మొదటిపేజీ తరువాయి

డీఎంకే నేతలు కోట్ల రూపాయలు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. లిక్కర్ స్కాం దృష్టి మళ్లించడానికే డీఎంకే.. దక్షిణాదికి అన్యాయం అనే వాదనను లేవనెత్తింది. త్రిభాషా విధానం బ్రిటిష్ కాలం నుంచే అనేక సంవత్సరాలుగా అమలు జరుగుతోంది. త్రిభాషా విధానంపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. ఎన్నికల ఎత్తుగడలో భాగంగా ఓటమి భయంతో స్టాలిన్ బురద జల్లుతున్నారు అని వ్యాఖ్యలు చేశారు.

రాజాసింగ్ ఎపిసోడ్.. కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై కేంద్ర మంత్రి , తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఇవాళ(ఆదివారం) ఏబీఎన్‌తో కిషన్‌రెడ్డి మాట్లాడారు. శాసన సభ సమావేశాలు అత్యంత హుందాగా జరగాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పుణ్యమా అంటూ భాషా మారిందని విమర్శించారు. దాన్ని రేవంత్ రెడ్డి కొనసాగిస్తూ డొక్కా చిరుస్తా , తొక్కి పడేస్తా , అంతు చూస్తా అంటూ కొత్త బాషాకు తెర లేపారని కిషన్‌రెడ్డి సెటైర్లు గుప్పించారు. గతంలో అసెంబ్లీ సమావేశాలు 60 రోజులు జరిగేవని...ఇప్పుడు 20 రోజులు జరిగే పరిస్థితి లేదని కిషన్‌రెడ్డి చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై రేవంత్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని అన్నారు. బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలపై పార్టీలో చర్చిస్తామని అన్నారు. గత కొద్దీ రోజులుగా తాను కూడా రాజాసింగ్ వ్యాఖ్యలను గమనిస్తున్నానని.. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. డీ లిమిటేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వంపై కొన్ని పార్టీలు పనికి మాలిన ప్రచారం చేయడం తప్ప ఏం లేదని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

## రోబోలతో సెర్చ్ ఆపరేషన్



-మొదటిపేజీ తరువాయి

ప్రాంతాల్లో పెద్ద ఎత్తున తవ్వకాలు జరుపుతున్నారు. అయినా మృతదేహాల ఆచూకీ లభించడం లేదు. మరో వైపు డిజాస్టర్ మెనేజ్‌మెంట్ కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ బాగావత్ సంతోష్ ఎస్పీ వైభవ్ గైక్వాడ్ నిత్యం ఉదయం, సాయంత్రం సహాయ బృందాల హెడ్స్‌తో సమీక్షలు నిర్వహిస్తూ వారికి కావాల్సిన సూచనలు, సలహాలు, పరికరాలు సమకూర్చుతున్నారు. గడిచిన 23 రోజులుగా తమ వారి ఆచూకీ కోసం ఓవైపు జార?ండ్ పంజాబ్ జమ్మూకాశ్మీర్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన బాధిత కుటుంబ సభ్యులు ఆశగా ఎదురుచూస్తున్నారు. భారీగా ఊరుతున్న సీపేజ్ వాటర్ బురదను తొలగించడం కష్టంగా మారింది. దక్షిణ మధ్య రైల్వే వారి సహకారంతో ప్లాస్మా కట్టర్స్ థర్మల్ కట్టర్స్‌తో టిబిఎం మిషన్ విభాగాలను కట్ చేసి లోకో ట్రైన్ ద్వారా బయటకు పంపిస్తున్నారు మొత్తంగా సహాయ చర్యలు ముమ్మరం చేసినా భారీగా పేరుకుపోయిన శిథిలాలు బురద ఊట నీరుతో సహాయక చర్యలకు అడుగడుగున ఆటంకాలు ఎదురవుతున్నాయి.?

## తెలంగాణ హిస్టరీ.. ఫ్యూచర్ కేసీఆరే

నిజామాబాద్ : తెలంగాణ హిస్టరీ, తెలంగాణ ఫ్యూచర్ రెండు కూడా బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆరేనని ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చి చెప్పారు. తానే తెలంగాణ ఫ్యూచర్ అని చెప్పుకుంటున్న సీఎం రేవంత్‌పై ఎమ్మెల్సీ కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'నేను స్టేట్ ఫ్యూచర్ అని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారు. రేవంత్ రెడ్డి రాసి పెట్టుకోండి.. తెలంగాణ హిస్టరీ కేసీఆర్. తెలంగాణ ఫ్యూచర్ కూడా కేసీఆరే' మీరు ఏ రకంగానూ సరితూగరు' అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఆదివారం నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. తమకు తెలంగాణ అంటే టాస్క్ అని, ఇతరులకు తెలంగాణ అంటే రాజకీయం అని తెలిపారు. కేసీఆర్ అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భయపడుతున్నారని, నిద్రలో కూడా కేసీఆర్ కేసీఆర్ అంటున్నారని విమర్శించారు.

## పోచమ్మ తల్లి ఆశీస్సులే శ్రీరామరక్ష..

**దైవారాధనతోనే మానసిక ప్రశాంతత..**

**పద్మశాలిపురం శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం 7వ వార్షికోత్సవంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**




**రాజేంద్రనగర్,మార్చి 16** పోచమ్మ తల్లి ఆశీస్సులే తమకు శ్రీరామరక్ష అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.ఆదివారం మైలార్ దేవులపల్లి డివిజన్ లోని పద్మశాలిపురం శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం 7 వ వార్షికోత్సవంలో మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను బస్తీ ప్రజలు,దేవాలయం కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.అనంతరం టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...పోచమ్మ తల్లి దయతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.అమ్మవారి అనుగ్రహం తో గ్రామం అన్ని రకాలుగా బాగుందన్నారు.అమ్మవారిని దర్శించుకోవడం సంతృప్తినిచ్చిందన్నారు.నియోజకవర్గం పరిధిలో నూతన దేవాలయాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నానని తెలిపారు.దైవ చింతన ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. మనసుకు నచ్చిన దేవుని సన్నిదికి వెళ్లి దర్శించుకుంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు.పద్మశాలిపురం బస్తికి చెందిన భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవంలో కాంగ్రెస్ నాయకులు టి.ప్రేమ్ గౌడ్, మసున వెంకటేశ్, కాశిగారి యాదగిరి,మునగపాటి వెంకటేష్,బొల్ల శ్రీనివాస్,బొల్ల వెంకటేష్, ఎల్లప్ప, రుద్రశివ, బాలస్వామి,కె.వెంకటేష్,యంజాల రాజు,సీతారామ్ మహిపాల్, పోశెట్టి, గట్టయ్య,బాస శ్రీనివాస్,డివి.కుమార్,ఎర్వ సత్యనారాయణ,శేఖర్,దేవాలయ కమిటీ సభ్యులు, బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఆ దోస్తీ భారత్‌కు మేలు చేసేనా?

ప్రపంచ చరిత్రలో మొట్టమొదటి హక్కుల పత్రం మాగ్నాకార్టా అని విశ్వసిస్తారు. క్రీ.శ. 1215లో ఇంగ్లాండ్ రాజు దాన్ని అంగీకరించారు. ప్రపంచంలో మొట్టమొదటి పార్లమెంటుగా ఐస్‌లాండ్ దేశపు అల్థింగ్ అని భావిస్తారు. క్రీ.శ.1262లో ఈ తొలి పార్లమెంటు నేర్పాటు చేశారు. ప్రథమ ద్విసభీయ శాసన వ్యవస్థ చరిత్ర బ్రిటన్‌లో క్రీ.శ.1341లో ప్రారంభమయింది. ప్రథమ లిఖిత రాజ్యాంగం శాన్‌మరినో రిపబ్లిక్‌ది. క్రీ.శ.1600 సంవత్సరం నుంచి ఇది అమల్లో ఉంది. అధికారాల విభజనకు ప్రేరణ 'స్పిరిట్ ఆఫ్ లాస్'. ఫ్రెంచ్ తాత్వికుడు మోంటెస్క్యూ (1889%–%1775) రాసిన ఈ ఉద్గ్రంథం అమెరికా రాజ్యాంగ నిర్మాతలకు స్ఫూర్తినిచ్చింది. ఒక దేశ న్యాయ అధికారాలను మొట్టమొదట ఒక సుప్రీంకోర్టుకు అధీనం చేసిన దేశం అమెరికా. సెప్టెంబర్ 24, 1789న సమస్త న్యాయ అధికారాలను సుప్రీంకోర్టుకు అప్పగించారు. రాజ్యాంగబద్ధమైన చరిత్ర ఉన్నతమైన, ప్రశంసనీయమైన పాఠాలు అన్నీ అమెరికా రాజ్యాంగంలో నిర్దిష్టంగా పొందుపరిచారు. భారత రాజ్యాంగ నిర్మాతలతో సహా అనేక దేశాలలో అమెరికా రాజ్యాంగాన్ని అనుకరించారు. యుద్ధాలు, పేదరికం, వ్యాధుల ముప్పుకు ఆస్కారం లేని కొత్త ప్రపంచ వ్యవస్థను నిర్మించేందుకు అమెరికా నాయకత్వంలో స్వేచ్ఛాయుత, ప్రజాస్వామిక దేశాలు మానవాళికి వాగ్దానం చేశాయి. ఆ లక్ష్య పరిపూర్తిలో అవి చాలవరకు సఫలమయ్యాయి. ఈ నేపథ్యంలో గత మూడు సంవత్సరాలలో, ముఖ్యంగా జనవరి 20, 2025 నుంచి సంభవించిన, సంభవిస్తున్న పరిణామాలు ప్రపంచ ప్రజలను దిగ్భ్రాంతి పరిచాయి. భావావేశాలకు లోను చేస్తున్నాయి. సహేతుకమైన ప్రతిస్పందనలవి. ఎందుకంటే గత మూడేళ్ల పరిణామాలు ప్రపంచానికి ఎనలేని ముప్పు కలిగించేవిగా ఉన్నాయి. స్వార్థపరత్వం రాజ్యమేలే, నిరంకుశాధికార వ్యవస్థలు ప్రబలిపోయేందుకు ఆ పరిణామాలు దోహదం చేసేవిగా ఉన్నాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్ష పదవి మహా శక్తిమంతమైనది. నిర్దిష్టమైన అధికారాలు, ప్రత్యేక అధికారాలతో పాటు అనిర్ణీత అధికారాలు కూడా ఆ పదవికి ఉన్నాయి. పైగా అమెరికా ప్రపంచ అగ్రగామి సంపన్న దేశం అనే వాస్తవం ఆ పదవికి మరింత ప్రాధాన్యాన్ని కల్పిస్తుంది. ఆ అధికారాలను ఉపయోగిచుకుని 19వ శతాబ్దిలో అధ్యక్షుడు విలియం మెక్ కిల్లే అమెరికాను భౌగోళికంగా విస్తరింపచేశాడు. ప్యూరిటో రికో, గువామ్, ఫిలిప్పీన్స్, హవాయిలను అమెరికాకు అనుసంధించాడు. ఇరవయో శతాబ్దిలో ఉడ్రో విల్సన్, ఫ్రాంక్లిన్ డి రూజ్వెల్ట్ లు వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేశారు. తమ కార్యనిర్వాహక అధికారాలను ఉపయోగించి విదేశీయులను నిర్బంధంలోకి తీసుకున్నారు. అలా అరెస్ట్ చేసిన వారిని బలవంతంగా స్వదేశాలకు పంపించివేశారు. రాజకీయ అసమ్మతివాదులను సైతం తీవ్రంగా అణచివేశారు. 21వ శతాబ్దిలో బరాక్ ఒబామా అమెరికా కాంగ్రెస్ అనుమతి లేకుండానే లిబియాలో యుద్ధాన్ని ప్రారంభించాడు. యుద్ధ అధికారాల చట్టం%–%1973 కింద ఆయన స్వతంత్ర నిర్ణయం తీసుకున్నాడు ఇతర అధ్యక్షులు సైతం తమ పదవీ అధికారాల పరిమితులను తమ స్వతంత్ర నిర్ణయాలతో పరీక్షించారు. రాజ్యాంగ విరుద్ధమైన నిర్ణయాలు తీసుకోవడం, చర్యలు చేపడుతూనే కాంగ్రెస్ అభిశంసన నుంచి తప్పించుకోగలిగారు. అమెరికా అధ్యక్ష పదవి అధికారాలను మరే అధ్యక్షుడు కంటే ఎక్కువగా ఉపయోగించుకున్నది 47వ అధ్యక్షుడు డోనాల్డ్ జె ట్రంప్. గత ఎనిమిది దశాబ్దాలలో అమెరికా ఎన్నిమార్లు తన మామూలు విధానాలకు భిన్నంగా వ్యవహరించినప్పటికీ, ఎన్నిసార్లు దుస్సాహసాలకు పాల్పడినప్పటికీ స్వేచ్ఛాయుత, ప్రజాస్వామిక దేశాల నాయకుడుగా గౌరవాదరాలు పొందింది. సకల దేశాల ప్రజలు, ప్రభుత్వాలు ప్రపంచ వ్యవహారాలలో అమెరికా అధ్యక్షుడి మాటను, ఆమోదించినా, ఆమోదించకపోయినా, ప్రాధాన్యమిచ్చారు. ప్రపంచ వ్యవస్థ భద్రతకు హామీపడ్డ దేశం అమెరికా. ప్రపంచ శాంతి సంరక్షణకు, విద్యావ్యాసంగాల వికాసానికి, ఆరోగ్య భద్రతకు, మానవ హక్కుల పరిరక్షణకు అమెరికా ప్రభుత్వం ఎన్నో అంతర్జాతీయ సంస్థలను నెలకొల్పి, నిర్వహించింది. అయితే డోనాల్డ్ ట్రంప్ మళ్లీ అధికారానికి వచ్చిన రెండు నెలల లోగానే అమెరికా ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి వైదొలిగిందిబీ ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సమితికి, యునైటెడ్ నేషన్స్ రిలీఫ్ అండ్ వర్క్స్ ఏజెన్సీకి నిధులు నిలిపివేస్తామని, అసలు ఆ సంస్థ నుంచి ఉపసంహరించుకుంటామని అమెరికా బెదిరిస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు ఇప్పటికే యుఎస్ ఎయిడ్‌ను మూసివేశారు. ఫలితంగా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో సహాయ కార్యక్రమాల అమలు పూర్తిగా నిలిచి పోయింది. అలాగే నాటో నుంచి కూడా వైదొలుగుతామని, యూరోపియన్ మిత్ర దేశాలకు గతంలో వలే ఎటువంటి సహాయ సహకారాలు అందించే ప్రసక్తి లేదని ట్రంప్ మహాశయుడే స్వయంగా ప్రకటించాడు. డోనాల్డ్ ట్రంప్ విచిత్రమైన వ్యక్తి. స్నేహితుడు శత్రువు అయిపోయాడు (ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ), శత్రువు మిత్రుడు కావచ్చు (రష్యా అధ్యక్షుడు పుతిన్). పొరుగు దేశం సువిశాల కెనడాను అమెరికాలో 51వ రాష్ట్రంగా ఉండాలని ఆయన ప్రగాఢంగా అభిలషిస్తున్నాడు. అమెరికాలో చేరమని గ్రీన్ ల్యాండ్‌కు బహిరంగంగా ఆహ్వానం పలికాడు. అంతటితో ఆగకుండా ఏదో ఒక విధంగా గ్రీన్ ల్యాండ్‌ను తమ దేశంలో కలుపుకుంటామని' నర్మగర్భితమైన హెచ్చరికను ట్రంప్ జారీ చేశాడు. డోనాల్డ్ ట్రంప్‌కు అమెరికా ప్రయోజనాలే ముఖ్యం. శత్రువు (చైనా), మిత్రుడు (భారత్) మధ్య ఎటువంటి భేదాన్ని చూపరు. 'నేను నా జీవితమంతా ఎన్నో ఒప్పందాలు చేసుకున్నాను' అని ఆయన ఘనంగా చెప్పుకున్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడిని చర్చలకు ఆహ్వానించి, అవమానపరిచి, పంపించివేసిన ట్రంప్ 'ఒప్పందానికి సిద్ధమయినప్పుడే మళ్లీ వైట్‌హౌజ్‌కు రండి' అని జెలెన్ స్కీని ఆహ్వానించాడు బహుశా, ఉక్రెయిన్‌లో లభించే అరుదైన ఖనిజ సంపద విషయమై ఒప్పందం కుదుర్చుకునేందుకు కాబోలు! రష్యాతో యుద్ధంలో సహాయపడుతున్నందుకు ఉక్రెయిన్ తన ఖనిజ సంపదను అమెరికాకు ఇవ్వాలన్నది ట్రంప్ వాదన మరి. రాజనీతిజ్ఞతను వ్యాపార లావాదేవీగా మార్చి వేసిన ఘనత ట్రంప్‌దే అనడంలో సందేహం లేదు. అత్యంత శక్తిమంతమైన పదవిలో ఉన్న ఇటువంటి వ్యక్తితో ప్రపంచం ఏమవనున్నది? ట్రంప్ విధానాల పర్యవసానాలు మన దేశం విషయంలో ఎలా ఉంటాయి? ప్రపంచ స్థాయిలో చూస్తే నిరంకుశ పాలకులు అయిన ట్రంప్, పుతిన్, క్సి జిన్‌పింగ్‌లు తమ ప్రయోజనాలకు ఏకమయ్యే అవకాశమున్నది. వారు తాము కోరుకుంటున్న ఇరుగు పొరుగు దేశాలను స్వాధీనం చేసుకునేందుకు తప్పక ప్రయత్నిస్తారు. ట్రంప్ ఇప్పటికే పనామా కాలువ, కెనడా, గ్రీన్‌ల్యాండ్, గాజాపై కన్ను వేశారుబీ ఇప్పటికే క్రిమియా, అబ్కాజియా, దక్షిణ ఒస్సెటియాను కలిపివేసుకున్న రష్యా ఉక్రెయిన్‌ను కైవశం చేసుకోవడానికే యుద్ధానికి దిగింది. బహుశా జార్జియాను కలిపివేసుకోవడానికి కూడా ప్రయత్నించవచ్చు. ఇక చైనా టిబెట్, హాంకాంగ్‌లను బలవంతంగా కలిపివేసుకుని ఇప్పుడు తైవాన్, భారత్‌లోని కొన్ని హిమాలయ ప్రాంతాలు, దక్షిణ చైనా సముద్రంలోని దీవులను కలిపివేసుకోవాలని ప్రగాఢంగా ఆకాంక్షిస్తోంది. దీన్ని ఆ దేశం ఏ మాత్రం దాచుకోవడం లేదు. అమెరికా, రష్యా, చైనాలు ప్రపంచాన్ని 'ప్రభావ ప్రాంతాలు'గా విభజించి తమ ప్రాబల్యంలో ఉన్న ప్రాంతాలలోని సహజవనరులను ఉపయోగించుకుని ఆర్థికంగా బలోపేతమవుతాయి. ఈ దృష్ట్యా భారత్, చైనా దాడికి గురయ్యే అవకాశమున్నది. అరుణాచల్ ప్రదేశ్, ఇతర హిమాలయ ప్రాంతాలను చైనా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తే అమెరికా గానీ, రష్యా గానీ మనకు ఎటువంటి సహాయ సహకారాలు అందించవు. అమెరికా నుంచి మన దేశం మరింత ఎక్కువగా సైనిక సామగ్రిని కొనుగోలు చేసుకోవల్సిన అనివార్యత ఏర్పడుతుంది. అలాగే అమెరికా నుంచి మరిన్ని వస్తూత్పత్తులను స్వల్ప సుంకాలతో దిగుమతి చేసుకోవడానికి అంగీకరించవలసివస్తుంది. అమెరికా, రష్యాల సామరస్యం నెలకొంటే రష్యన్ చమురు సంపద మనకు చౌక ధరలకు ఇంకెంత మాత్రం అందుబాటులో ఉండదు. బ్రిక్స్, క్వాడ్ కూటమి నుంచి మనకు పెద్దగా తోడ్పాటు లభించకపోవచ్చు. అమెరికా మద్దతుతో పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లు భారత్‌కు వ్యతిరేకంగా తమ ద్వైపాక్షిక సంబంధాలను పటిష్ఠం చేసుకుంటాయి. ట్రంప్ సుంకాల సమరాన్ని పూర్తి స్థాయిలో ప్రారంభిస్తే నియమబద్ధ ప్రపంచ వాణిజ్యం తలకిందులవుతుంది. భారత ఆర్థిక వ్యవస్థ ధ్వంసమవుతుంది. జర్మనీ, ఫ్రాన్స్‌లు ఇప్పటికే గ్రహించినట్టుగానే భారత్ కూడా తనను తానే కాపాడుకోవల్సి ఉంటుంది. డోనాల్డ్ ట్రంప్ స్నేహం (దోస్తీ) భారత్‌కు బహుదా ఉపకరిస్తుందని నరేంద్ర మోదీ భావిస్తున్నారేమో కానీ అందుకు ఏ మాత్రం ఆస్కారం లేదు. ట్రంప్ స్వార్థపరుడు, అహంభావి.

# భాషే కదా వ్యక్తిత్వ దర్పణం!



ప్రపంచంలో రకరకాల మనుషులుంటారన్నది అందరికీ అనుభవమే! అయితే, మామూలు వాళ్లను వదిలేస్తే, రెండు రకాల మనుషుల గురించి అందరూ మాట్లాడుకుంటారు. చాలా సంస్కారవంతులు, పూర్తిగా సంస్కారహీనులు. వీరిద్దరు కూడా పక్కవారిని ఎప్పటికప్పుడు ఆశ్చర్యానికి గురిచేస్తూనే ఉంటారు. మొదటిరకం మనుషులు తమ స్నేహశీలత్వంతో, తమ ఆహ్లాదకరమైన మాటలతో, ఇతరుల పట్ల ఉన్న ఆదరం, గౌరవం తమ ప్రవర్తనలో ప్రకటిస్తూ అందరికీ ఇష్టులవుతారు. ఇంక రెండోరకం మనుష్యులు తమ కరకు మాటలతో శత్రువుల్లాగా ప్రవర్తిస్తూ సామాన్యుడు కూడా అసహ్యించుకునే పరిస్థితి తెచ్చుకుంటారు. నిజానికి సామాన్యుల కంటే నాయకులనే వారికి ఉత్తమ వ్యక్తిత్వం ఉండాలి. అప్పుడే వారు ప్రజలను సరైన రీతిలో నడపగలుగుతారు. మరి ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని సంపాదించిన వారు (అది ఎట్లా సంపాదించారో అందరికీ తెలియకపోవచ్చు) ఎలా ఉండాలి? ఎంత సంస్కారవంతమైన వ్యక్తిత్వం, శుద్ధమైన వాక్కు ఉండాలి? పక్కవారిని గౌరవించే అలవాటు లేకపోయినా, తను సంపాదించిన స్థాయినైనా గౌరవించాలి కదా! మరి అలా లేకపోతే ఆయనను ప్రజలు ఎలా అర్థం చేసుకోవాలి? ఆ పదవికి కూడా కళంకం ఆపాదిస్తున్న ఆ ముఖ్యమంత్రిని ఇంకా భరించాలా? ఈ విషయం సామాన్య ప్రజలే కాక, ఆయన సహచరులు, వారికి ఈ పదవిని కట్టబెట్టిన పార్టీ పెద్దలు నిశితంగా ఆలోచించవలసిన సమయం వచ్చింది.

ఒక భాష అనేది దానిలోని సామెతలు, జాతీయాలను బట్టి గొప్పదని తెలుస్తుంది. మరి మన తెలుగులో ఈ పరిస్థితిని వర్ణించగలిగిన సామెతలున్నాయా చూద్దాం!

'కనకపు సింహాసనమున
శునకము గూర్చుండ బెట్టి శుభలగ్నమునం
దొనరగ బట్టము గట్టిన
వెనుకటి గుణ మేల మాను వినరా సుమతీ!'

దీని అర్థం ఇది. ఒక శుభ ముహూర్తాన కుక్కనొక దానిని తెచ్చి బంగారు సింహాసనం మీద కూర్చోబెట్టి, శాస్త్రోక్తంగా దానికి పట్టాభిషేకం చేసినా, దాని గుణాలు, ప్రవర్తన మారుతాయా? అలాగే ఒక నీచుడిని అందరూ గౌరవంగా చూసినా వాడు నీచ గుణాన్ని వదులుకుంటాడా? వదులుకోడు. ఎప్పటికీ అలాగే ఉంటాడు. ఇంకొక పద్యం కూడా బాగుటుంది.

"ఎలుకతోలు తెచ్చి ఏడాది ఉతికినా
నలుపు నలుపే కానీ తెలుపు కాదు,
కొయ్యబొమ్మదెచ్చి కొట్టినా బలుకునా?
విశ్వదాభిరామ వినురవేమ!"

దీని అర్థం చెప్పక్కరలేదు కదా! చాలా తేలిక పద్యం ఇది. ఇంకొకటి ఇప్పటి మనస్తత్వానికి సరిగ్గా సరిపోతుంది.

'తివిరి యిసుమున తైలంబు తీయవచ్చు,
దవిలి మృగతృష్ణలో నీరు ద్రావవచ్చు
తిరిగి కుందేటి కొమ్ము సాధించవచ్చు!
చేరి మూరు?ల మనసు రంజింపరాదు'
%–% భర్తృహరి.

చాలా ప్రయత్నం చేస్తే ఒక్కటి తప్ప కష్టమైనవేమైనా సాధించవచ్చు. ఇసుక నుంచి నూనె తియ్యొచ్చు, ఎండమావులలోని నీరు త్రాగవచ్చుబీ సృష్టిలో కుందేటికి కొమ్ములు లేకపోయినా, ఏ భగవంతుడికో తపస్సు చేసి అది కూడా సంపాదించవచ్చు. మస్తిష్కం నిండా మూర?త్వం మాత్రమే ఉన్నవాడిని ఎన్నటికీ ఒక్క అణు లేశం కూడా ఎవరూ మార్చలేరు, వాడు మారలేడు, మారడు. ఇది పై పద్యం అర్థం. ఇప్పుడు నిజ జీవితంలో మన రాష్ట్రంలో చూస్తున్న దృశ్యం వల్ల ఈ మహానుభావుల పద్యాలన్నీ గుర్తొస్తున్నాయి. ఎంత నిజాలు దాగున్నాయి ఈ పద్యాలలో! కేసీఆర్ 2024 డిసెంబర్‌లో ఎన్నికలలో గెలిచి ముఖ్యమంత్రైన వ్యక్తికి సమయమిచ్చి చూడాలని ఒక ఏడాది పాటు మౌనం పాటిస్తే, ఆ ఏడాది ప్రజలంతా ఒక్కొక్క నెలలో కొన్ని కొత్త తిట్లు, శాపనార్థాలు నేర్చుకోగలిగారు. మరి తెలుగులో ఇన్ని వాడేసిన వారికి ఒక్క సలహా ఇవ్వవచ్చు. భమిడిపాటి కామేశ్వరరావు అనే రచయిత 'సిమాలమ్మ' అనే కథలో (కథ పెద్దదే లెండి) తెలుగులో ఉన్న తిట్లన్నీ రాశారు. సిమాలమ్మ అన్న ఒక వృద్ధురాలు పొద్దున్నే బయల్దేరి ఊరంతా చుట్టివస్తూ ఒక్కొక్కళ్లని తిట్టే తిట్లన్ని ఉంటాయి అందులో. ముఖ్యమంత్రి కార్యాలయం వారు తమ నాయకుడికి కొత్త పదాలిచ్చి సహాయం చెయ్యాలనుకుంటే, బహుశా రాజమండ్రిలో గానీ, విజయవాడలో గానీ ఆ పుస్తకం దొరకవచ్చు. అది తెప్పిస్తే మిగతా నాలుగేండ్లు కూడా పాలన జోలికి పోకుండా మన ముఖ్యమంత్రికి కాలక్షేపమవుతుంది. ప్రజలందరూ ఒక్క విషయం గుర్తు పెట్టుకోవాలి. సృష్టికర్త జంతువులన్నింటికీ ఒక్కొక్క రకమైన ఆయుధాన్ని వాటి శరీరం మీదే అమర్చా డు. కానీ, మనిషికి ఆయన ఇచ్చిన వరం భాష. దానిని దుర్వినియోగం చేసినా, అనుచితంగా ఉపయోగించినా అది వాడిన వారి మీదికే ఆయుధమై తిరగబడుతుంది. శిశుపాలుడి వంద తిట్లు కృష్ణుడి చక్రంలో వెయ్యి ములుకులై శిశుపాలుడిని అం తం చేశాయి. త్రికరణ శుద్ధి–మనిషికి ఉండాల్సిన లక్షణం. దీనిలో మంచి ఆలోచన, ఆహ్లాదకరమైన భాష, ఆచరణాత్మక లక్షణం ఉండాలి.

# వెంటాడిన నేరం...!



ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో అరెస్టయి, ప్రత్యేక విమానంలో నెదర్లాండ్స్‌కు తరలిన ఫిలిప్పీన్స్ మాజీ అధ్యక్షుడు రోడ్రిగో దుతర్తే శుక్రవారం హేగ్‌లోని అంతర్జాతీయ నేర న్యాయస్థానం (ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు%–%ఐసిసి) ముందు హాజరైనారు. అలసిపోయి ఉంటారు, ప్రత్యక్షంగా రానక్కర లేదు అంటూ న్యాయమూర్తులు ఇచ్చిన మినహాయింపు మేరకు, సమీపంలో ఉన్న డిటెన్షన్ సెంటర్‌నుంచి ఆయన విడియోలింకు ద్వారా తొలిసారిగా విచారణకు హాజరైనారు. మాదకద్రవ్యాలమీద యుద్ధం పేరిట తన ఏలుబడిలో వేలాదిమందిని చంపిన నేరానికి ఐసిసి ఆయనను విచారిస్తోం ది. దశాబ్దంన్నరకు పైగా ఐసిసి తనను వెంటాడుతున్న కాలంలో, అడపాదడపా ఆ న్యాయస్థానాన్ని అవమానిస్తూ, నన్ను నువ్వేం చేయలేవంటూ అసభ్యపదజాలంతో చేసిన వ్యాఖ్యలన్నీ ఈ సందర్భంగా ఆయనకు గుర్తుకొచ్చివుంటాయి. దేవుడు క్షమించడు, పాపులను శిక్షించేవరకూ విశ్రమించడు అని దుతర్తే హయాంలో ఆయన తుపాకీగుళ్ళకు బలైన వారి కుటుంబీకులు సంతోషిస్తున్నారు. ఒక వదరు,పొగరుబోతుకు తగినశాస్తి జరిగిందని అంటున్నారు. తన నేరాలూ ఘోరాల మీద ఆయనకు పశ్చాత్తాపమేమీ లేదు. మాదకద్రవ్యాల వ్యాపారాన్ని అణచివేయడం తప్పుకాదని వాదిస్తూ, ఆ ముసుగులో తాను నిబంధనలను ఉల్లంఘించిన నేరాన్ని కప్పిపుచ్చుకుంటున్నాడు. వీధులను శుభ్రం చేస్తున్నప్పుడు కొన్ని జీవులు సహజంగానే చస్తాయంటూ డ్రగ్స్‌తో సంబంధం ఉన్న నేరంమీద అమాయకులను సైతం కాల్చిపారేసిన గతాన్ని నిజం కాదంటున్నాడు. ఇప్పుడు ఆయన లాయర్ ఈ అరెస్టు అక్రమమంటున్నాడు కానీ, దేశ పాలకుడుగా తాను ఎంతటి అమానుషత్వానికైనా ఒడిగట్టవచ్చునని దుతర్తే స్వయంగా గతంలో పలుమార్లు చెప్పుకున్నాడు. 2016లో ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు కావడానికి ముందు, దావౌనగర మేయర్‌గా ఉన్నకాలంలో డెత్‌స్క్వాడ్‌లను రహస్యంగా నిర్వహించాడు. కేసులు, విచారణలు, ఆధారాలతో నిమిత్తం లేకుండా, ఈ ప్రైవేటు సైన్యమే నేరగాళ్ళకు మరణశిక్ష విధించేది. తన హయాంలో నేరాలు తగ్గుముఖం పట్టాయని ప్రజలకు చూపించి, దేశాన్ని ప్రక్షాళించడానికి తనలాంటి హీరో అవసరమని ప్రజలను నమ్మించి అధ్యక్షుడైనాడు. దేశం మొత్తం తన అధీనంలోకి రావడంతో ముసుగులు కూడా అవసరం లేకపోయింది. మరిన్ని డెత్‌స్క్వాడ్‌లు తయారైనాయి. పోలీసులకు సర్వాధికారాలు ఇచ్చి, ప్రాణానికి ఇంత అంటూ వెలగట్టడంతో వారు అడ్డూఆపూ లేకుండా రెచ్చిపోయారు. అనుమానితులను తిరగబడేట్టుగా చేసి కాల్చిపారేయమని తానే చెప్పానని ఒక దశలో దుతర్తే గొప్పలకు పోయాడు. ఆయన ఆధ్వర్యంలో సాగిన మాదకద్రవ్యాలమీద యుద్ధంలో కనీసం ముప్పైవేలమంది మరణించారని అంచనా. మానవహక్కుల ఉల్లంఘనలు, హత్యలపై ఐసిసి దర్యాప్తు ఆరంభించడంతో ఆయన 2019లో తన దేశాన్ని రోమ్ ఒప్పందంనుంచి బయటకు తెచ్చేశారు. ఐసిసికి విచారణార్హతలేదనో, పరిధి కాదనో ఆయన ప్రభుత్వం అడ్డుకుంటూ వచ్చింది. 2022 ఎన్నికల్లో కొత్తప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ మార్గాన్ని సుగమం చేయడంతో ఐసిసికి మళ్ళీ 2023జులైనుంచి దర్యాప్తు కొనసాగించే అవకాశం వచ్చింది. ఫిలిప్పీన్స్ అంతర్గత రాజకీయవైరాలు ఈ మాజీ అధ్యక్షుడి అరెస్టులో కీలకపాత్ర పోషించినమాట వాస్తవం. ప్రస్తుత అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్, దుతర్తే కుమార్తె సారా దుతర్తే కలసి 2022 ఎన్నికల్లో ఘనవిజయం సాధించి అధికారంలోకి వచ్చారు. ఇటీవల ఈ రెండు కుటుంబాల మధ్యా చెడింది. అధ్యక్షుడినే హత్యచేయించడానికి ప్రయత్నించారన్న ఆరోపణతో సహా పలు అభియోగాలతో ఉపాధ్యక్షురాలిని అభిశంసించే ప్రక్రియసాగుతోంది. యుద్ధాలు చేస్తున్న పుతిన్, నెతన్యాహూలమీద కూడా అరెస్టువారెంట్లు జారీ చేసినా, వారిని పట్టితేలేకపోయిన ఐసిసికి దుతర్తే రాక కాస్తంత ఉపశమనం. గాజాలో మానవహననానికి పాల్పడిన నెతన్యాహూమీద అరెస్టువారెంట్ జారీచేయించినందుకు ఐసిసి చీఫ్ ప్రాసిక్యూటర్ కరీంఖాన్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలురకాల ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. దుతర్తేమీద విచారణ ఎన్ని సంవత్సరాలు సాగుతుందో, ఆయనకు ఏ శిక్షపడుతుందో తెలియదు కానీ, ప్రజల ప్రాణాలంటే విలువలేని, మానవహక్కులమీద గౌరవం లేని పాలకులకు ఇది ఒక హెచ్చరిక. అధికారంలో ఉండగా తిరుగులేదని, ఎదురులేదని విర్రవీగుతూ, చట్టవ్యతిరేకంగా వ్యవహరించేవారికి గుణపాఠం.

# తెలుగు తొలి నిఘంటువు కర్త

ఆంధ్ర దీపిక పేరుతో మామిడి వెంకటార్యులు రాసిన నిఘంటువు తెలుగు భాషా చరిత్రలో ఒక నూతన ఒరవడికి నాంది పలికింది. 1806 మేలో పాశ్చాత్య పద్ధతిలో, ఆధునిక ప్రణాళికతో అకారాది క్రమంలో తొలి తెలుగు నిఘంటువును రాసిన ఘనత మామిడి వెంక య్యకే దక్కింది. ఆయన సంస్కృతంలో రచించిన శబ్దార్థ కల్ప తరువు మొదటగా అచ్చయిన సంస్కృత నిఘంటువు, ఆంధ్ర లక్షణం, పర్యాయ పదాల రత్న మాల, శకట రేఫ లక్షణం, విశేష శబ్ద చింతామణి తెలుగు వ్యాకరణ గ్రంథాలను రచించారు. తెలుగు వ్యాకరణంలో దంత్య తాలవ్యాలను వెంకటార్యులే ముందుగా ప్రవేశ పెట్టారు. వేదాలు, ఉపనిషత్తులను అధ్యయనం చేశారు. యాజ్ఞ వల్కుని పరాశర సంహితను తెలుగులోకి అనువదించారు. చిన్నయ సూరి, సి.పి. బ్రౌన్ నుంచి బహుజనపల్లి సీతారామాచార్యుల వరకూ, అందరికీ మార్గ దర్శనం కలిగించిన మొదటి అకారాది నిఘంటువు ఆంధ్ర దీపిక నిఘంటు కర్త పండితరాయ మామిడి వెంక య్య (1764 - 1834). రెండు వందల పదిహేనేళ్ల క్రితం 1806లో ఆంధ్ర దీపిక కూర్పు జరిగిందంటే సామాన్యమైన విషయం ఏమీ కాదు. పంతొమ్మిదో శతాబ్దానికి ముందు తెలుగు నిఘంటువులన్నీ ప్రాచీన సంస్కృత నిఘంటువులు లాగే పద్య రూపం లోనే ఉండేవి. అకారాది క్రమంలో సామాన్యులకు అందుబాటులో లేవు. అలాంటి సమయంలో, శబ్దార్థ కల్పతరువు పేరిట సంస్కృత పదాలకు సంస్కృ తంలో, తెలుగులో అర్థాలిచ్చిన నిఘంటువును వెంకయ్య సమకూర్చారు. భారతీయ భాషల్లో అకా రాది నిఘంటువుల్లో ఇదే మొదటిది. కావచ్చని కొందరు విశ్లేషకుల అభిప్రాయం. మామిడి వెంకటార్యులు 1764 మార్చి16న బందరు పరాసుపేట లోని విజయలక్ష్మీ, వెంకన్నలకు జన్మించారు. బందరులో దుకాణ దారునిగా ఉన్న వెంకటార్యులు ఒక పండితునిగా, తెలుగుభాషా ఉద్గార కునిగా ప్రశంసలందు

# జగదీష్ రెడ్డి కేటీఆర్ లా దిష్టిబొమ్మ దహనం



**కామారెడ్డి,మార్చి16( సూర్యరేఖ)**దకామరెడ్డి నియోజకవర్గం మాచారెడ్డి మండల కేంద్రంలో మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నౌసిలాల్ నాయక్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి బారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,ల దిష్టిబొమ్మ దహనం చేశారు.టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీ,కామారెడ్డి డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్,ల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నౌసిలాల్ నాయక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్పీకర్ దళిత బిడ్డ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల అసెంబ్లీ సాక్షిగా జగదీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆయనకు వత్తాసు పలికిన మాజీ మంత్రి కేటీఆర్ వెంటనే దళిత బిడ్డ స్పీకర్ కి క్షమాపణ చెప్పాలని నౌసిలాల్ నాయక్ డిమాండ్ చేశారు.నిరంతరం ప్రజల కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీని తిడితే ఊరుకునేది లేదని ఆయన ప్రతిపక్షాలను హెచ్చరించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు ఏర్పడడానికి కారణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బ్రహ్మానందరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ గణేష్ నాయక్,మక్బూల్ యూత్ అధ్యక్షులు చెల్లాపురం రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,ఎస్టీ సెల్ ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు బద్రి ఎస్సి సెల్ అధ్యక్షులు కోదారుల రామచంద్రం,మైనార్టీ సెల్ అధ్యక్షులు అస్లాం ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, మాచారెడ్డి,గ్రామ అధ్యక్షులు భాస్కర్ గౌడ్,రవీందర్ నాయక్,శ్రీధర్ రావు,మోహన్ నాయక్, బూస లింగం రంజాన్,ప్రకాష్ రాజు,మహేష్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామాయంపేటలో బీఆర్ఎస్ నాయకుల దిష్టిబొమ్మ దగ్ధం





**రామాయంపేట,మార్చి16(సూర్యరేఖ)** టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు మొన్న అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి మాట్లాడి సభా మర్యాదను ఆగర్వపరిచిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి తీరుకు నిరసనగా ఆదివారం రామాయంపేట పట్టణంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మెదక్ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ ర్యాలీగా వెళ్లి ప్రధాన రహదారిపై వారి దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మాజీ మంత్రి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అసెంబ్లీలో బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కించపరుస్తు మాట్లాడిన అనుచిత వ్యాఖ్యాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అసెంబ్లీలో ప్రజలకు అవసరమయ్యే అంశాలపై చర్చించాలె తప్ప అసెంబ్లీలో అనవసరంగా బీఆర్ఎస్ నాయకులు ఇలా మాట్లాడటం మానుకోవాలన్నారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల జోలికి వస్తే తాము ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, యుగంధర్. పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్, సరాపు యాదగిరి,దేమే యాదగిరి,సుందర్ సింగ్,పోచమ్మల అశ్విని, దోమకొండ యాదగిరి,నాగులు, విప్లవ్ కుమార్, మామిడి సిద్ధ రాములు,చిలుక గంగాధర్. దేవుని నర్సింలు, పోచమ్మల గణేష్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే,జెడ్పిటిసి





**నిజాంపేట,మార్చి16(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ జోర్దార్ యాంకర్ బందారం సంతోష్ వివాహానికి ఆదివారం మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి,జెడ్పి వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి,మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్,లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,జెల్లా దుబ్బరాజ గౌడ్,మాజీ కో- ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్, రంజిత్ గౌడ్,కేశల యాదగిరి,వెంకటస్వామి గౌడ్, ఎల్లం యాదవ్,నగేష్ యాదవ్, దుర్గయ్య,శ్రీనివాస్ గౌడ్,పర్శ గౌడ్,అంజాగౌడ్,బిజెపి నాయకులు తీగల శ్రీనివాస్ గౌడ్,జిపి స్వామి,ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## వధువు వివాహానికి పుస్తె మట్టెల వితరణ..



**నిజాంపేట,మార్చి16(సూర్యరేఖ)** మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) గ్రామానికి చెందిన కుక్కుదు హంస గణేష్,ల ద్వితీయ పుత్రిక వర్షిని వివాహానికి ఆదివారం ప్రముఖ సంఘ సేవకులు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్, హాజరై వధువు వివాహానికి పుస్తె మట్టెలను అందించారు.ఈ కార్యక్రమంలో రమావత్ రాజు,మలావత్ బాబు,ముత్యాల మధుసూదన్ రెడ్డి,ప్రవీణ్ కుమార్ రెడ్డి,శేఖర్,సత్యనారాయణ,అశోక్,కాసా మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సీసీ డ్రైనేజీ పనులు ప్రారంభం..




**నిజాంపేట,మార్చి16(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని 10వ వార్డు పాత రైస్ మిల్ వద్ద ఆదివారం మండల ప్రజా పరిషత్ నిధులలో భాగంగా సీసీ డ్రైనేజ్ పనులను ప్రారంభించామని తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలో డ్రైనేజీ లేనందున ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో రూ.4 లక్షల 72 వేల వ్యయంతో నూతన సీసీ డ్రైనేజ్ పనులు ప్రారంభించామన్నారు.సీసీ డ్రైనేజ్ నిధులకు సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పంజా మహేందర్, నసీరుద్దీన్,మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ,రవీందర్ రెడ్డి,సామల మహేష్, రాజిరెడ్డి,రాజేందర్ గౌడ్, బి.శ్రీకాంత్ గౌడ్,ఎల్లా గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..



**రామయంపేట,మార్చి16 (సూర్యరేఖ)** రామాయంపేట మండలం దామరచెరువు గ్రామానికి చెందిన దండు అశోక్ గుండెపోటుతో మృతి చెందడం జరిగింది.విషయాన్ని మెదక్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కాంటారెడ్డి తిరుపతిరెడ్డికి తెలుపగా రూ.5 వేలు ఆర్థిక సహాయం పంపగా వీటిని బీఆర్ఎస్ నాయకులు నీలరాజు,సత్తయ్య, సందీప్, సిద్ధిరాములు, రాజు, మల్లేశం, శ్రీనివాస్, ప్రభాకర్, బాలరాజు, స్వామి, ఆంజనేయులు, డానియల్,అందజేయడం జరిగింది.

## బ్రెయిన్ స్ట్రోక్ తో సాఫ్ట్ వేర్ ఉద్యోగి మృతి..



**రామాయంపేట,మార్చి16 (సూర్యరేఖ)**మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన ఓద్ది రవీందర్ (48) చిన్ననాటి నుండి ఎస్సీ కాలనీలో ఉన్న గ్రీన్ క్రేష్ లో అంకిడి సంపత్ కుమార్ గురువుల వద్ద ఆయన విద్యాభ్యాసం చేశాడు.అక్కడ నుండి ఇతడు రామాయంపేట పట్టణంలో 1992-93 ఎస్ఎస్సి బ్యాచ్ వరకు చదువుకున్నాడు.తర్వాత ఇంజనీరింగ్ కోర్స్ పూర్తి చేసుకొని సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం సంపాదించి హైదరాబాదులో స్థిరపడ్డాడు.తన అంగవైకల్యాన్ని అధిగమించి తన భార్య ఇద్దరు పిల్లలతో కుటుంబంలో సంతోషంగా జీవిస్తున్నాడు.ఈ తరుణంలో ఓద్ది రవీందర్ కు ఇటీవల కిడ్నీ ఆపరేషన్ జరిగి మూడు నెలలు అవుతుంది.అనుకోకుండా శనివారం ఉదయం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబ సభ్యులు యశోద హాస్పిటల్ కు తరలించారు.ఆయన అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 7 గంటలకు మరణించాడు.అతడు చిన్న వయస్సులో బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించడంతో ఎస్సీ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.స్వగ్రామమైన రామాయంపేట పట్టణంలో ఆదివారం మధ్యాహ్నం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబీకులు తెలిపారు.మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు..

భూమేష్ గుప్తా



**కామారెడ్డి,మార్చి16(సూర్యరేఖ)** రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భూమేష్ గుప్తా అన్నారు.పొట్టి శ్రీరాములు 123 జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన ఆత్మ త్యాగం తెలుగువారి ధ్రుడా సంకల్పానికి నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మోటూరి శ్రీకాంత్,పేపర్ శ్రీనివాస్, వలిపిశెట్టి భాస్కర్,గరిపల్లి శ్రీధర్,ఆకుల నారాయణ, విశ్వం యాద అంజన్న,పిప్పిరి శేఖర్,బొడ్ల వేణు, తోపాటు ఆర్య వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ కు పెద్దమ్మ జాతర ఆహ్వాన పత్రిక అందజేసిన ముదిరాజ్ నాయకులు..



**రామయంపేట,మార్చి16 (సూర్యరేఖ)** రామాయంపేటలో ముదిరాజ్ సంఘం నాయకులు పెద్దమ్మ తల్లి 33వ వార్షికోత్సవం ఈనెల 21 న జరుపుతున్న ఈ జాతర ఉత్సవాలకు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ హాజరుకావాలని అయనకు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తే ఊరుకునేదే లేదు..







### కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డి,ల దిష్టిబొమ్మల దగ్ధం..

**నిజాంపేట,మార్చి16(సూర్యరేఖ)**అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అసెంబ్లీ సభలో అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ పార్టీ నేతలు జగదీశ్వర్,కేటీఆర్,మాటలకు నిరసిస్తూ ఆదివారం నిజాంపేట మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ సమీపంలో మండల కాంగ్రెస్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్,ల దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారం కోల్పోయి మతిస్థిమితంలో మాట్లాడడం...కాంగ్రెస్ నాయకులను విమర్శించడం సరికాదన్నారు.ఖబర్దార్ బీఆర్ఎస్ నాయకుల్లారా కాంగ్రెస్ నాయకులను విమర్శించే స్థాయి మీకు లేదన్నారు.రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల జోలికి వస్తే బీఆర్ఎస్ నాయకులపై భౌతిక దాడులు చేయడానికి వెనుకాడ మన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్,పంజా మహేందర్ తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు,తాజా మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి,ముత్యం రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, లింగంగౌడ్,కొమ్మాట సత్యనారాయణ,బోయిని చంద్రం, యూత్ అధ్యక్షులు రామ చందర్ నాయక్,వినోద్ నాయక్, రవీందర్ రెడ్డి,మోహన్ రెడ్డి,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, వెంకటేష్ గౌడ్,మసూద్ అలీ,సులేమాన్,రాజిరెడ్డి,బాజా రమేష్,కాకి రాజయ్య,సామల మహేష్,కనకరాజు,లక్ష్మణ్ గౌడ్, లక్ష్మారెడ్డి, రవి నాయక్,సూరారాములు,సూర్య నాయక్, రాజేందర్ గౌడ్, భూమాగౌడ్,కన్నపురం బాగాగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# జగదీశ్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలి





### స్పీకర్ పై అభ్యంతరకర వ్యాఖ్యలు..మాజీ మంత్రుల దిష్టిబొమ్మలు దహనం
### సీనియర్ కాంగ్రెస్ నాయకులు టి.ప్రేమ్ గౌడ్, ఎన్.ధనుంజయ,లు

**రాజేంద్రనగర్,మార్చి16** అసెంబ్లీ స్పీకర పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు టి.ప్రేమ్ గౌడ్,ఎన్.ధనుంజయ,లు డిమాండ్ చేశారు.శాసన సభాదిపతి గడ్డం ప్రసాద్ రావుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వాక్యలను తీవ్రంగా ఖండిస్తూ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవులపల్లి చత్రపతి శివాజీ చౌరస్తాలో ఆదివారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్,మాజీ మంత్రి జగదీష్ రెడ్డి,ల దిష్టిబొమ్మలు దహనం చేశారు.మాజీ మంత్రులు కేటీఆర్, జగదీష్ రెడ్డి,ల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నేతలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు టి.ప్రేమ్ గౌడ్,

**ఎన్.ధనుంజయ,లు మాట్లాడుతూ...**

అసెంబ్లీలో స్పీకర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం అని,దళిత ప్రజా ప్రతినిధుల పట్ల చులకన భావంతో మాట్లాడిన జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలను సమర్థిస్తున్న కేటిఆర్, హరీష్ రావు ఆంతర్యంలో దళితల పట్ల చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు.స్పీకర్ కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.దళితుల పట్ల బీఆర్ ఎస్ నాయకులు తమ వైఖరిని మార్చుకోవాలని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా, అవమాన పరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. శాసనసభకు వెన్నుముక అయి నట్టువంటి శాసన సభాదిపతి గడ్డం ప్రసాద్ రావుపై చేసిన అనుచిత వాక్యలు బీఆర్ఎస్ నాయకుల అహంకారానికి నిదర్శనం అన్నారు.దళితజాతి కూడా అవమానిచ్చినట్టేనని, దళితులు అంటే బీఆర్ఎస్ పార్టీకి ఎప్పుడు చిన్నచూపేనని స్పీకర్ గడ్డం ప్రసాద్ రావుని అవమానించిన జగదీశ్వర్ రెడ్డికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. స్పీకర్ ప్రసాద్ రావుకి,దళిత జాతికి జగదీశ్వర్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట కలిపారన్నారని, దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు.బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సదాలక్ష్మీ,మసున వెంకటేష్, మహమ్మద్ ఖలేజ్, భాస్కర్ గౌడ్,బొల్లా వెంకటేష్, డీవీ కుమార్,గట్టయ్య,బస శ్రీను, సుధాకర్,ఓం ప్రకాష్,ఓబుల్ రెడ్డి, మధుకర్, గోపి నాగరాజ్, భరత్,బండారి యాదగిరి లక్ష్మారెడ్డి, అనిల్,రవి, నిరంజన్, శ్రీను, రమేష్, కృష్ణ ప్రభాకర్, రామాంజనేయులు, శేఖర్, రామకృష్ణారెడ్డి పుష్పమ్మ మానస, రాధిక, లావణ్య, ఎల్లప్ప, రవీందర్, రాజిరెడ్డి ఈశ్వర్ మధుబాబు, రవీందర్, విజయ్, సురేష్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి యజమాన్యం రిటైర్డ్ కార్మికులకు రూ.20 లక్షల గ్రాడ్యుటీ చెల్లించాలి





### టిఎన్ టి ఓసి ప్రధాన కార్యదర్శి టి.మణిరామ్ సింగ్

**బెల్లంపల్లి,మార్చి16 (సూర్యరేఖ)** కార్మికులకు రావాల్సిన రూ.20 లక్షల గ్రాడ్యుటి వెంటనే చెల్లించాలని టిఎన్ టియుసి ప్రధాన కార్యదర్శి టి.మనిరామ్ సింగ్ అన్నారు. బెల్లంపల్లి టిఎన్టియుసి కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి డిమాండ్లను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సింగరేణి కార్మికులకు రావాల్సిన గ్రాడ్యుటిలను వెంటనే చెల్లించాలని యాజమాన్యానికి డిమాండ్ చేశారు.కార్మికులు తమ రక్తపు బొట్టు,చెమట చుక్కల దార బోసి నల్ల బంగారం వెలికి తీసిన నల్ల సూర్యలకు సింగరేణి యాజమాన్యం రూ.20 లక్షలు గ్రాడ్యటి ఇవ్వవలసిందే అని తెలిపారు. ఎన్నోసార్లు మేము డిమాండ్ చేసిన,కోర్టు తీర్పు ఇచ్చిన కావాలని సింగరేణి యాజమాన్యం కాలయాపన చేస్తుందని తెలిపారు.డిప్యూటీ లేబర్ కమిషన్ వెంటనే స్పందించి సింగరేణి సిఎన్.ఎండి దృష్టికి తీసుకువెళ్లి కార్మికులకు రావలసిన గ్రాడ్యూటీ రూ.20 లక్షలు వెంటనే ఇప్పించాలని టిఎన్ టియుసి పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. త్వరగా కార్మికులకు రావాల్సిన న్యాయమైన రూ.20 లక్షలు వెంటనే చెల్లించాలని,లేనియెడల కార్మికుల తరపున మేము పోరాడుతామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎన్ టి ముఖ్యమైన నాయకులు టి.మణి రామ్ సింగ్,ప్రధాన కార్యదర్శి ఎండి.సుభాన్, బి.కొమరయ్య,రాష్ట్ర కట్ల రాజయ్య, గైన తిరుపతి,బొల్లు మల్లయ్య,సి.సిహెచ్.రమేష్, బొల్లు సత్యనారాయణ,దాగం పోశం మాదాసి, గోపాల్,ఏ.ఓదేలు పుల్లూరి పోశం కె.కుమార్,ఎం. రాజయ్య,అస్గర్ భాష, ఎం.నర్సింగ్,ఆవాల మధుసూదన్ రెడ్డి,ఎండి. సులేమాన్,బి.శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు..



**కామారెడ్డి మార్చి16(సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గం బిక్నూర్ మండలం జంగంపల్లి గ్రామంలో కామారెడ్డి శాసనసభ్యులు కటిపల్లి వెంకటరమణారెడ్డి సొంత నిధులతో అంబేద్కర్ యువజన సంఘం భవనానికి భూమి పూజ చేశారు.భూమి పూజలలో భారతీయ జనతా పార్టీ నాయకులు శ్రీధర్ రెడ్డి,మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్,జనరల్ సెక్రెటరీ తిరుమలేష్,మహిళా మోర్చా జిల్లా నాయకురాలు పావని మోహన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ ఓబిసి జిల్లా నాయకులు పెరుక వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రమసహిత సత్యనారాయణ స్వామి వారి రథోత్సవ వేడుకలో పాల్గొన్న మందముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,మార్చి16 (సూర్యరేఖ)** రామంతాపూర్ ఇందిరానగర్‌లో శ్రీ రమసహిత సత్యనారాయణ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం రాత్రి రథోత్సవ వేడుక అంగ రంగ వైభవంగా,కన్నుల పండుగగా జరిగింది.స్వామి వారి రథోత్సవ వేడుకకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.తదనంతరం పరమేశ్వర్ రెడ్డి భక్తులందరికీ అభివాదం చేస్తూ..భక్తులతో కలిసి నడుస్తూ స్వామి వారి రథోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ.విజయ భారతి ,దేవాలయ ఫౌండర్ ట్రస్ట్ ఛైర్మెన్ కోట్ల నర్సింహా రెడ్డి,ధర్మకర్తలు గూడామణి ఉదయభాస్కర్ గంగపుత్ర ,పుస సత్తయ్య,ముత్యాల బాబురావు, అంబికా,బుల్లెట్ అశోక్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుర్వి మురళి గౌడ్,వల్లపు శ్రీకాంత్ యాదవ్,గరిక సుధాకర్,ఉపేందర్ రెడ్డి,సందీప్,సతీష్ గౌడ్, భాస్కర్,మింగ శోభ, జిల్లు, షాగా శ్రీధర్,మిటు గౌడ్ ,నాగ మల్లయ్య ,కస్మాల్ల శంకర్ ముత్యాల్ల జంగయ్య,చిన్న జంగయ్య,చింటు,సచిన్,వినీత్ అశోక్,దత్తు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 18న జిల్లా బ్రాహ్మణ సంఘం ఎన్నికలు..




**రామాయంపేట,మార్చి16 (సూర్యరేఖ)** ఈ నెల 18వ తేదీన 2025 - 2028 కాలపరిమితికి గాను జిల్లా బ్రాహ్మణ సంఘం ఎన్నికలు తూప్రాన్ పట్టణంలోని దేవీ గార్డెన్స్ లో నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల ప్రధాన అధికారి సోమయాజుల రవీంద్ర శర్మ, సహాయ ఎన్నికల అధికారులు శాస్త్రుల మధుశ్రీ శర్మ,డి.జి .శ్రీనివాస శర్మ,లు తెలిపారు. ఎన్నికలు సజావుగా సాగడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని,ఆ రోజు జిల్లా సంఘంలో సభ్యత్వం ఉన్నవారు ఎవరైనా ఎన్నికల్లో పోటీ చేయవచ్చని తెలిపారు.జిల్లా బ్రాహ్మణ సంఘం ఎన్నికల షెడ్యూలును వారు ప్రకటించారు.ఈనెల 18వ తేదీ ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు నామినేషన్ల స్వీకరణ..మధ్యాహ్నం 1.30 నుంచి 2 గంటల వరకు నామినేషన్ల పరిశీలన,మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ,3గంటల నుంచి 3.15 గంటల వరకు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటన,సాయంత్రం 3.15 నుంచి 4 గంటల వరకు ఎన్నికల సమయం,4 నుంచి 4.30 వరకు ఓట్ల లెక్కింపు,సాయంత్రం 5 గంటలకు ఫలితాల ప్రకటన ఉంటుందని తెలిపారు.తదుపరి ధృవపత్రాల అందజేత,ఎన్నికైన వారిచేత ప్రమాణ స్వీకారం చేయించడం జరుగుతుందని వారు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన డాక్టర్ మోహన్ నాయక్ ..



**రామాయంపేట,మార్చి16 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన బైరం శంకర్ కు గత 15 రోజుల క్రితం రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆదివారం శంకర్ కుటుంబాన్ని పరామర్శించి చికిత్స నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన విజయ్ బ్రెయిన్ స్ట్రోక్ తో ఇటీవల మరణించడం జరిగింది.బాధితుల కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.5 వేలతో పాటు 25 కిలోల బియ్యం బస్తాను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జి.శ్రీనివాస్ నాయక్.అంబేద్కర్ యూత్ క్లబ్ సభ్యులు గావు,సురేందర్,టంకరి వెంకట్,నాగ ప్రశాంత్, శ్రీకాంత్,గిరి,మహేష్ బాబు, అసాది రవి,స్వామి తదితరులు పాల్గొన్నారు

# స్వశక్తితో బ్రతకడం ద్వారా మహిళల ఆత్మగౌరవం మరింతగా పెరుగుతుంది










**తెలంగాణ రాష్ట్ర డీజీపి డాక్టర్ జితేందర్**
**వివక్ష లేని సమాజం మహిళల హక్కు..సమానత్వమే మనం వారికిచ్చే గౌరవం:**
**సీపీ సుధీర్ బాబు**

**ఉప్పల్,మార్చి16 (సూర్యరేఖ)** రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ భాగస్వామ్యంతో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు దోహదపడేలా ఆదివారం ఉప్పల్ లోని ఎస్ వివిం గ్రాండ్ హెూటల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ హాజరై ప్రసంగించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. సమాజంలో సగభాగం ఉన్న మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి విధి అని పేర్కొన్నారు.మహిళలు గృహిణిగా,తల్లిగా, ఉపాధ్యాయురాలిగా, స్నేహితురాలిగా, కూతురిలా ఇలా విభిన్న పాత్రలు పోషిస్తూ పురుషుడి విజయంలోనూ,అతని సుఖసంతోషాలలోనూ ప్రముఖ పాత్ర పోషిస్తారని,అటువంటి స్త్రీలను గౌరవించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. అయితే స్త్రీలు కేవలం ఇంటికి పరిమితం కాకుండా ఉన్నత చదువులు చదివి,వారిలో ఉన్న విభిన్న నైపుణ్యాలను, మేధస్సును ఉపయోగించుకొని వారి అర్హతలకు తగిన విధంగా ఉన్నత ఉద్యోగ అవకాశాలు దక్కించుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.స్త్రీలు ఆత్మగౌరవంతో బతకడం ద్వారా వారి విలువ మరింతగా పెరుగుతుందని, స్వశక్తితో బతకడం అనేది అందుకు మరింతగా దోహదం చేస్తుందని పేర్కొన్నారు.స్త్రీలు తమకున్న నైపుణ్యాలను కోల్పోకూడదని,వారికున్న మేధస్సును సమాజానికి ఉపయోగపడేలా చేయాలని అందుకోసం ఉత్సాహంగా అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను దక్కించుకొని సమాజ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.మనదేశంలో అధిక సంఖ్యలో ఉన్న యువ జనాభా మనకు గొప్ప సంపద అని,ఆ యువశక్తిని సరైన రీతిలో ఉపయోగించుకుంటే దేశం మరింతగా అభివృద్ధి పథంలో పయనిస్తుందని పేర్కొన్నారు. రోజురోజుకూ ప్రపంచం మరింతగా కొత్త పుంతలు తొక్కుతోందని, అన్ని రంగాల్లోనూ పోటీతత్వం పెరుగుతోందని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను, శక్తియుక్తులను మెరుగుపరుచుకోవాలని సూచించారు.గౌరవ అతిథిగా హాజరైన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ. స్త్రీని గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారని,స్త్రీని గౌరవించడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడమేనని తెలిపారు.మహిళలు తమ నైపుణ్యాలు మేధస్సును ఉపయోగించుకొని తమ స్వశక్తితో జీవించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం,ఆత్మగౌరవం మరింతగా పెరుగుతాయని, అందుకు దోహదపడేలా ఈ జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ జాబ్ మేళా ద్వారా దాదాపు 2800 మంది ఉత్సాహవంతులైన మహిళలు ఉద్యోగ అవకాశాల కోసం నమోదు చేసుకోగా వారిలో విభిన్న అర్హతలు,నైపుణ్యాలు కలిగిన దాదాపు 2323 మంది ఉద్యోగాలు పొందినట్లు పేర్కొన్నారు.ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు పొందిన మహిళలు తమ వృత్తి జీవితంలో మరింతగా ఎదిగేందుకు అవసరమైన అన్ని రకాల తోడ్పాటును కూడా భవిష్యత్తులో అందిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు.రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ లోని సభ్య కంపెనీలు గొప్ప మనసుతో ముందుకు వచ్చి ఎంతోమంది ఆశావహులైన మహిళలకు ఉద్యోగాలు కల్పించడం అనేది ఎంతో గొప్ప విషయమని ప్రత్యేకంగా అభినందించారు. మహిళలను పురుషులతో సమానంగా చూడడమే మనం వారికి ఇచ్చే గౌరవమని,ప్రతి రంగంలోనూ పురుషులతో సమానంగా పోటీ పడుతున్న మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు.జాబ్ మేళాలో 30 కంపెనీలు పాల్గొని నిరుద్యోగ మహిళలు, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డీసీపీ పివి పద్మజ,డీసీపీ యాదాద్రి అక్షాంశ్ యాదవ్,డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్,డిసిపి క్రైమ్ అరవింద్ బాబు,డిసిపి అడ్మిన్ ఇందిర,డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాసులు,డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్,డిసిపి రోడ్ సేఫ్టీ మనోహర్,డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి.నరసింహారెడ్డి,డిసిపి ఎస్ఓటి రమణారెడ్డి,డిసిపి శ్యామ్ సుందర్,డీసీపీ సైబర్ క్రైమ్స్ నాగలక్ష్మి,ఫోరమ్ వైజ్ జాయింట్ సెక్రటరీలు సేఫ్టీ సెక్యూరిటి ఫోరమ్ వాసుదేవ్ రావు - గ్రూప్ డైరెక్టర్ సీడీసీ,ఎస్ఎన్ ఐఎస్ టి,ఉమెన్స్ ఫోరం డాక్టర్ రాధికానాథ్,శ్రీ సాయి సెక్యూరిటీ డైరెక్టర్, సైబర్ సెక్యూరిటీ ఫోరమ్,ట్రాఫిక్ ఫోరమ్ శ్రీనివాస్, శ్రీనివాస టూర్స్ ట్రావెల్స్ వ్యవస్థాపక డైరెక్టర్, సోషల్ ఔట్రీచ్ ఫోరమ్ మిస్టర్ వంశీ ప్రోగ్రామ్ మేనేజర్ ఇన్ఫోసిస్,ఆర్.కె.ఎస్.సి చీఫ్ కో-ఆర్డినేటర్ సావిత్రి, ఇతర అధికారులు పాల్గొనగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు మల్కాజ్గిరి ఏసీబీ చక్రపాణి ఆధ్వర్యంలో సీఐ ఎలక్షన్ రెడ్డి, ఎస్సైలు చిరంజీవి, రఘురాముడు, మాధవరెడ్డి, తదితరులు పర్యవేక్షిస్తూ అవసరమైన ఏర్పాటు చేశారు.

## రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం





**ఉప్పల్,మార్చి16 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తు,సభ సంప్రదాయాలను పాటించకుండా దళిత స్పీకర్ ను అవమానాన్ని నివసిస్తూ పీసీసీ పిలుపు మేరకు ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో రామంతపూర్ మెయిన్ రోడ్ పై నిరసన జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహన చేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమానికి పిసిసి ప్రతినిధి మహమ్మద్ తాఫీక్,ఏ బ్లాక్ ప్రధాన కార్యదర్శి సుర్వి మురళి గౌడ్, రామంతపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఉపేందర్ రెడ్డి,బెస్త భాస్కర్,బొక్క సురేష్, సందీప్,భాస్కర్, ముత్యాల జంగయ్య, అరుణ్, సాయి, మహిళా కాంగ్రెస్ నాయకులు గాయత్రి, మంగశోభ,మిట్టు గౌడ్,సామ్యూల్, సతీష్ గౌడ్,సీమ కళ్ళ జంగయ్య,అజ్మత్ పాషా,శాగా శ్రీధర్, జిల్లు ఉప్పల్ యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సచిన్, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ షకిల్,ప్రధాన కార్యదర్శి స్వామి, రామంతపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, మహమ్మద్ నయీమ్, కాశమల్ల శంకర్,యువజన కాంగ్రెస్ నాయకులు చిన్న,పూస బాలరాజ్ గుప్తా,షఫీ,మొహమ్మద్ సాధిక్,సూరి, ఐకాన్ మధు సుధాకర్ సాయి,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

**డివిజన్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్**

**ఉప్పల్,మార్చి16(సూర్యరేఖ)** తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై శాసనసభలో అనుచిత వ్యాఖ్యలు చేసి అగౌరవపరిచి,అవమానించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మను మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ లో దహనం చేశారు.తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపు మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దాహనం చేశారు.ఈ సందర్భంగా కప్పర సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రభుత్వంలో దళితులకు ఏనాడు గౌరవించిన సందర్భంగా లేవని ఆయన ఆరోపించారు.దళిత ముఖ్యమంత్రి చేస్తానని చెప్పిన కేసీఆర్ మాట తప్పిన వైనాన్ని బీఆర్ఎస్ నేతలు గుర్తుంచుకోవాలని గుర్తు చేశారు.దళిత స్పీకర్ ను అగౌరపరిచిన జగదీష్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యుఐ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డి,ల దిష్టిబొమ్మ దగ్ధం..





**శివంపేట,మార్చి16 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు నిరసన కార్యక్రమంతో పాటు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి,కేటీఆర్ దిష్టిబొమ్మలను శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో, కేంద్రంలోని ప్రధాన రహదారిపై దగ్నం చేశారు.ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి,జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,మండలంలోని నాయకులు, చింతల వెంకటరామి,మాధవరెడ్డి,కాముని శ్రీనివాస్,వారాల గణేష్,కొడకాంచి శ్రీనివాస్ గౌడ్, బిచ్కుంద అంజయ్య,తిరుపతి రాథోడ్,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్





**శివంపేట,మార్చి 16 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట్ మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన పెద్దపులి,వీరమని దంపతుల కుమారుడు పెద్దపులి వినయ్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి సంతోష గంగాధర్,లు ఆశీర్వదించారు.అలాగే కొంతంన్ పల్లి గ్రామానికి చెందిన బాబు దంపతుల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బండారి ముత్యాలు,గొల్లపల్లి పెద్ద నరసన్న,గుల్లయ్యగారి కిష్టయ్య,బిజిఆర్ అధ్యక్షులు కుమ్మరి నాగరాజు,బండారి ప్రవీణ్,పెద్దపులి నరసింహులు,తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

## అవహేళన చర్యకు పాల్పడిన కాంగ్రెస్ నాయకుల మీద కేసు నమోదు చేయాలి..



**బెల్లంపల్లి,మార్చి16 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడంపై వారిపై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు సబ్బని అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి వన్ టౌన్ సిఐకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సబ్బని అరుణ్ కుమార్ మాట్లాడుతూ...తెలంగాణ జాతిపిత,రెండు పర్యాలు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరించి తెలంగాణ రాష్ట్రాన్ని అగ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దిన కేసీఆర్ మీద ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజలలో దిగ్గజారడమే అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాములు,తాళ్లపల్లి మల్లయ్య,కాంపెల్లి రాజాం, మద్దెల గోపి,పైడిమల్ల చంద్రశేఖర్,కృష్ణంరాజు,బెడ్డల మహేందర్,సందీప్,సురేష్ మహేష్, దాగంచరణ్,ఆకులసాయి,ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో మంజూరైన షెడ్ ఎక్స్‌టెన్షన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్,మార్చి 16 (సూర్యరేఖ)** మీర్పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో ఇటీవల నూతనంగా మంజూరైన షెడ్ ఎక్స్‌టెన్షన్ ను కాలనీ వాసులు, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాసు,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,లతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాలనీవాసులకు అభివృద్ధి రిత్యా ఎలాంటి అవసరాలు ఉన్నా తప్పకుండా కృషి చేస్తానని అన్నారు. అనంతరం కాలనీ సంక్షేమ సంఘం ముఖ్య అతిథులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు కృష్ణమోహన్, ప్రధాన కార్యదర్శి కోటిరెడ్డి,కోశాధికారి జి.రాంరెడ్డి,సంయుక్త కార్యదర్శులు బిఎస్ఆర్ మూర్తి, ప్రచార కార్యదర్శి బి. శ్రీనివాస్ రెడ్డి,యాదవ రెడ్డి,కార్యవర్గ సభ్యులు స్థానిక నాయకులు కామేశ్వరరావు, రాజేశ్వర రావు,బట్టు సుబ్బారెడ్డి,వెంకట్ రెడ్డి,గుమ్మడి జంపాల్ రెడ్డి, హరినాథ్ రెడ్డి,పూస రమేష్,నవీన్ గౌడ్,నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్,కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సోమవంశ సహస్రార్జున క్షత్రియ ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం





**ఉప్పల్,మార్చి16 (సూర్యరేఖ)** శ్రీ సోమవంశ సహస్రార్జున క్షత్రియ (ఖత్రి/పట్కర్) ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం హైదరాబాద్ లోని ఉప్పల్ భగాయత్ లో క్షత్రియ సమాజ్ ఆత్మ గౌరవ భవన్ లో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది.క్షత్రియ ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు,ఆర్టీసీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డాక్టర్ విశ్వనాధ్ రవీందర్ (ఐపీఎస్ ఐజిపి రిటైర్డ్ )అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా అఖిల భారత క్షత్రియ సమాజ్ ఉపాధ్యక్షులు విశ్వనాధ్ బాలకిషన్ హాజరయ్యారు.డాక్టర్ విశ్వనాథ్ రవీందర్,విశ్వనాధ్ బాలకిషన్ సహస్రార్జున మహారాజ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు చేసారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశ్వనాధ్ రవీందర్ ప్రత్యేక ద్రుష్టి కేంద్రీకరించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుంచి ప్రాతినిధ్యం వహించేలా ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర కార్యవర్గం ఏర్పాటు చేసారు.ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశ్వనాధ్ రవీందర్ తో పాటు కార్యవర్గ సభ్యులు,మేనేజింగ్ కమిటీ సభ్యులు, మహిళా మండలి,యూత్ కమిటీ కార్యవర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్బంగా ముఖ్య అతిథి విశ్వనాధ్ బాలకిషన్ మాట్లాడుతూ... సమాజ్ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ప్రతి సభ్యులు పాల్గొని తోడ్పాటు అందించాలని కోరారు. తెలంగాణ ప్రాంతీయ సమాజ్ అధ్యక్షులు డాక్టర్ విశ్వనాధ్ రవీందర్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “మిషన్ ఉథాన్” కార్యక్రమం చాలా విజన్ కలిగి వుందని కొనియాడారు.సభకు అధ్యక్షత వహించిన క్షత్రియ ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశ్వనాధ్ రవీందర్ మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా క్షత్రియ సమాజ్ అభివృద్ధి కొరకు,సంక్షేమం కొరకు కృషి చేస్తూ చారిత్రాత్మకంగా చేపట్టిన “మిషన్ ఉథాన్” కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగం, పేదరికం,నిరక్షరాస్యత రూపుమాపడానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. మొదటి కార్యక్రమం జీరో అండర్ గ్రాడ్యుయేట్స్ గురించి కార్యాచరణ ప్రణాళిక ప్రారంభించామని,ఫలితాలు వస్తున్నాయని అన్నారు. భవిష్యత్తులో జీరో నిరుద్యోగం సాధించాల్సిన చారిత్రాత్మక అవసరం ఉందని,అందుకు క్షత్రియ కులస్తులు అందరు కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.క్షత్రియ యువకులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. గ్రూప్స్ లకు ప్రిపేర్ అయ్యే అభర్థులకు ప్రాంతీయ సమాజ్ నుంచి ప్రోత్సాహక కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు.మిషన్ ఉథాన్ కార్యక్రమ డైరెక్టర్లు మీనాక్షి దొండి,సందీప్ షా విశ్వనాథ్ మిషన్ ఉథాన్ కార్యక్రమమ సరళి గురించి వివరించారు. ప్రాంతీయ క్షత్రియ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీజేపీ రాష్ట్ర నాయకులు నాగూరావు నామాజీ, అల్జాపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ...సమాజ్ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు, మిషన్ ఉథాన్ కార్యక్రమ లక్ష్యం చాలా గొప్పదని మన క్షత్రియ నిరుపేదలకు యువకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమములో క్షత్రియ ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర టంక్ విష్ణు,ఉపాధ్యక్షులు,పూజారి రాజేశ్వర్, డాక్టర్ విశ్వనాధ్ అశోక్,మామిడి పెంటుసా, గుజరాతీ రాజేశ్వర్, కోశాధికారి దినేష్ వైద్య, కార్యనిర్వహణ కార్యదర్శి ఖాందేష్ శ్రీనివాస్, కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ ఆనంద్ రావు మెంగ్జి కార్యదర్సులు నర్సింహా రావు,పడాల్ గణేష్ మేనేజింగ్ కమిటీ సభ్యులు,మహిళా మండలి అధ్యక్షులు మీనాక్షి దొండి, సభ్యులు,యూత్ అధ్యక్షులు విశ్వనాధ్ విశాల్ వారి కార్యవర్గ సభ్యులు,యువజన సభ్యులు,వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ గ్రామ సమాజ్ అధ్యక్ష కార్యదర్సులు,కార్యవర్గ సభ్యులు,యువకులు, మహిళా మండలి సభ్యులు మొదలగు వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం సద్వినియోగం చేసుకోండి

నౌసిలాల్ నాయక్.



**కామారెడ్డి,మార్చి16(సూర్యరేఖ)** రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఈ పథకం నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మాచారెడ్డి మండల అధ్యక్షులు నౌసిలాల్ నాయక్ నిరుద్యోగులకు పిలుపునిచ్చారు.ఈనెల 17 నుంచి వచ్చే నెల 5 వరకు రాష్ట్రంలోని యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని దాదాపు రూ.5 లక్షల మంది యువతకు రూ.600 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం రాయితీ రుణాలను మంజూరు చేస్తుందని నౌసిలాల్ నాయక్ తెలిపారు.

# ఆదర్శ విద్యానికేతన్ విద్యార్థుల 'అ'పూర్వ సమ్మేళనం..



**మందమర్రి,మార్చి16(సూర్యరేఖ)** గత స్మృతులను తిరిగిస్మరించుకుంటూ పట్టణంలోని 3వ జోన్ ఆదర్శ విద్యానికేతన్ పాఠశాల పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో 2002-2003 బ్యాచ్ కి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులందరూ ఒకచోట చేరి పరస్పరం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.నాడు తరగతిలో అల్లరి చేసిన రోజులు,గురువులు నేర్పిన క్రమశిక్షణ,వారు ఉపయోగించిన ఊత పదాలు,దండించిన విధానం గుర్తు చేస్తూ మధురానుభూతుల్లో మునిగిపోయారు. 22 సంవత్సరాల తర్వాత జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి ఎక్కడెక్కడో స్థిరపడ్డ బాల్య స్నేహితులందరూ విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలలో కలుసుకొని ఆత్మీయంగా పలకరించుకొని సందడి చేశారు.గత స్మృతులను స్మరించుకుంటూ,పాఠశాలలో చేసిన అల్లరి పనులను తలుచుకున్నారు.సుదీర్ఘ విరామం అనంతరం బాల్య మిత్రులు అందరూ ఒకచోట కలవడంతో ఆప్యాయంగా పలకరించు కొన్నారు.పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంతో పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది.తమ జీవితాల్లో మలుపు తిప్పిన గురువులు భీమ్ రెడ్డి సమ్మిరెడ్డి, ఎడ్ల శంకర్,జంగిలి సాంబమూర్తి,హైదర్,వెంకటేశ్వర్లు లను వేదికపైకి ఆహ్వానించి విద్యార్థులు పూల మాల వేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు తరచూ జరపుకోవాలని నిర్ణయించారు.గ్రూప్ ఫొటోలు,సెల్ఫీలు తీసుకుంటూ జ్ఞాపకాలను మదిలో నింపుకున్నారు.ఆత్మీయ సమ్మేళనం విజయవంతానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తోకల నరేష్, వెంకటేష్,రాకం సంతోష్, మంద సురేష్,రవీందర్,రమేష్,సంపత్,విజయ్, సునీత, కవిత, లత,రజిత,లు పాల్గొన్నారు.


## వివాహానికి హాజరైన పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి



**శివంపేట,మార్చి16 (సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన గుండు బాబు వివాహ వేడుకలో శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి పాల్గొని వారికి తన సొంత డబ్బులు రూ.5 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సివిఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి పదవి కోసం ప్రత్యేక పూజలు..

నితిన్ గౌడ్



**కామారెడ్డి,మార్చి16( సూర్యరేఖ)** ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ కి మంత్రి పదవి దక్కాలని కలియుగ దైవం శ్రీ తిరుమల తిరుపతిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం సదాశివానగర్ మండల సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ నితిన్ గౌడ్ ఆదివారం శ్రీ తిరుమల తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ఎమ్మెల్యే మదన్మోహన్ కి తెలంగాణ ప్రభుత్వంలో మంత్రి పదవి దక్కాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎల్లారెడ్డి నియోజకవర్గం వెనుకబడ్డ ప్రాంతంగా ఉన్నందున ఈ ప్రాంతానికి మంత్రి పదవి రావడం వల్ల అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.ఎల్లారెడ్డి నియోజకవర్గ చాలా కాలంగా వెనుకబడిన ప్రాంతంగా పరిగణించబడుతుంని,ఇలాంటి ప్రాంతానికి మంత్రి పదవి రావడం వల్ల ప్రజలకు మరింత అభివృద్ధి సదా అవకాశాలు వస్తాయని నితిన్ గౌడ్ తెలిపారు. అంతేకాక గతంలో కూడా ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకులు ఎమ్మెల్యే మదన్మోహన్ కి మంత్రి పదవి రావాలని ప్రముఖ పుణ్యక్షేత్రాలు ప్రత్యేక పూజలు అర్చనలు చేసిన విషయం విధితమే..నిరంతరం ప్రజల మధ్యలో ఉండి ప్రజల సమస్యలు తీరుస్తున్న ఎమ్మెల్యే మదన్మోహన్ కి మంత్రి పదవి ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి విన్నవించుకున్నారు

## మాల జంగం ఉమామహేశ్వర సంఘం నూతన కమిటీ..

మెదక్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆరే దేవలింగం..



**శివంపేట,మార్చి16 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా మాల జంగం ఉమామహేశ్వర సంగం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా ఆరే దేవలింగం గ్రామం కొంతాన్ పల్లి, ప్రధాన కార్యదర్శి సిదిరే వీరేష్,ఉపాధ్యక్షులు ఆరే స్వామి,కోశాధికారి ఆరే భూమలింగం (మురళి), గ్రామం కొంతాన్ పల్లి,తమ్ముడి దయానంద్, సహాయక కార్యదర్శి కురుకుంట్ల ప్రవీణ్, ప్రచార కార్యదర్శి మేకల గురుమూర్తి,కురుకుంట్ల హరిశంకర్ మరియు సంఘం సభ్యులు ఆరే స్వామి,కాలే నిరంజన్, వీరస్వామి,నాగరాజు, సత్యలింగం, సాయి, బాబు ,భాను ప్రసాద్,సభ్యులు పాల్గొన్నారు.

## పోన్నారం జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల 'అ'పూర్వ సమ్మేళనం



**మందమర్రి,మార్చి16(సూర్యరేఖ)** మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో 1992 - 93 విద్యా సంవత్సరంలో ఏడవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆదివారం ఆనందోత్సవాల నడుమ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 32 సంవత్సరాల సుదీర్ఘ విరామం అనంతరం బాల్య మిత్రులు అందరూ ఒకచోట కలవడంతో ఆనందంతో ఆప్యాయంగా పలకరించుకుని ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు.ఆనాటి మధురాను భూతులు, పాఠశాలలో చేసిన అల్లరి పనులను గుర్తు చేసుకుంటూ మధురానుభూతుల్లో మునిగిపోయారు.ఈ సందర్భంగా విద్యాబుద్దులు నేర్పి,తమ జీవితాలను మలుపు తిప్పిన ఆనాటి గురువులు ముద్దం పద్మారావు,చంద్రయ్య,ప్రభాకర్ లను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందచేసి కృతజ్ఞతలు తెలిపారు.గ్రూప్ ఫొటోలు,సెల్ఫీలు తీసుకుంటూ జ్ఞాపకాలను మదిలో నింపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గందె రాంచందర్,ఎనగందుల రమేష్,పాడి రాయలింగు, వేల్పుల రమేష్,దారవేని రవి,సోదరి పున్నం,చీరాల శ్రీనివాస్,వేల్పుల తిరుపతి,మంద వీరేశం, విద్యార్థినులు లలిత,అరుణ, ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# దళితుడని అనుచిత వ్యాఖ్యలు..





**జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం..**

**తుర్కయంజాల్,మార్చి16(సూర్యరేఖ)** టిపిసిసి పిలుపు మేరకు గురువారం శాసన సభాదిపతి గడ్డం ప్రసాద్ రావుపై అనుచిత వాక్యలు చేసి వ్యక్తిగతంగా అవమానించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మను అన్ని పట్టణ కేంద్రాలల్లో దహనం చేయాలనీ పిలుపు మేరకు ఆదివారం తుర్కయంజాల్ కూడలిలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ...శాసన సభకు వెన్ను ముక్క అయినట్టువంటి శాసన సభాదిపతి గడ్డం ప్రసాద్ రావుపై చేసిన అనుచిత వాక్యలు బీఆర్ఎస్ నాయకుల హహంకారానికి నిదర్శనం అని,అలాగే దళితజాతి కూడా అవమానిచ్చినట్టని దళితులు అంటే బీఆర్ఎస్ పార్టీకి ఎప్పుడు చిన్నచూపేనని స్పీకర్ గడ్డం ప్రసాద్ రావుని అవమానించిన జగదీశ్వర్ రెడ్డికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పే రోజులు దెగ్గలోనే ఉన్నాయన్నారు.స్పీకర్ ప్రసాద్ రావుకి దళిత జాతికి జగదీశ్వర్ రెడ్డి బేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేని యెడల తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట గోపాల్ రెడ్డి, భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ కొత్త కూర్మ యశ్వంత్,గుడ్ల అర్జున్,ఎరుకలి రవి, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతల దిష్టిబొమ్మల దహనం



**మందమర్రి,మార్చి 16(సూర్యరేఖ)** దళిత నాయకుడి పట్ల బీఆర్ఎస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి,ల దిష్టిబొమ్మలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దహనం చేశారు.డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో ఆదివారం బీఆర్ఎస్ నాయకుల దిష్టిబొమ్మలను దహనం చేశారు.ఈ సందర్భంగా చెన్నూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ నయీమ్ మాట్లాడుతూ... అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో సంబోధించి సభా మర్యాదను మంట గలిపారనీ విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారని,లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వకపోగా,నేరెళ్లకు వెళితే అరెస్ట్ చేశారనీ ఆయన మండి పడ్డారు.తెలంగాణలో దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మాట తప్పారని,అనేక రకాలుగా దళితులను మోసం చేశారని ఆరోపించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి శాసనసభలో ప్రవర్తించిన తీరుకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరపు సాగర్,జిల్లా ప్రధాన కార్యదర్శి రేవెల్లి శ్రీకాంత్,నోముల రాజేందర్,నాయకులు నవీన్, వడ్లూరి సునీల్ కుమార్,సుధాకర్,సాగర్,అబిలాష్, రాకేష్,రతన్,కైలాష్,బాబులు,అభి,సతీష్,శేఖర్, రమేష్, సాయి, ప్రశాంత్, చింటూ, సతీష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సస్పెన్షన్ కు విరుగుడు మంత్రం...

# వ్యూహాల్లో గులాబీ నేతలు

**హైదరాబాద్ :** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి.. స్పీకర్‌పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేపాయి. చివరికి ఆయన సస్పెన్షన్‌కు దారి తీశాయి. ప్రజా సమస్యలపై గౌరవప్రదమైన చర్చ చేయాల్సిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. హద్దులు దాటి మాట్లాడారు. ముఖ్యంగా ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సర్వత్రా నిరసనలు వ్యకమయ్యాయి. కాంగ్రెస్ నేతలు ఆయన మాటలపై మండిపడ్డారు. స్పీకర్ స్థానానికి ఇచ్చే మర్యాద ఇదేనా అంటూ కడిగిపాడేశారు. మీడియాలో కూడా దీనిపై గట్టిగానే చర్చ జరిగింది. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌పై కవిత, కేటీఆర్, హరీష్ రావులు సచివాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. మొత్తం వ్యవహారాన్ని డైవర్ట్ చెయ్యాలని ప్రయత్నించారు. కానీ, అప్పటికే నష్టం జరిగిపోయింది.జగదీశ్ రెడ్డి తమ పార్టీ నేత కాబట్టి.. తప్పని పరిస్థితుల్లో మద్దుతుగా నిలవాల్సి వచ్చిందని పార్టీ శ్రేణులు అంటున్నాయి. పైగా.. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ సైతం అసహనం వ్యక్తం చేశారని తెలిసింది. జగదీశ్ రెడ్డికి క్లాస్ పీకారని సమాచారం. ఇకపై నోరు జాగ్రత్త.. బేకారు మాటలు వద్దని హెచ్చరించారని తెలిసింది. కేవలం ఒక్క రోజు మాత్రమే సభకు హాజరైన కేసీఆర్.. మున్ముందు జరిగే సమావేశాలకు కూడా హాజరయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తప్పకుండా హాజరు కావాల్సి ఉంటుంది. ఇలాంటి సమయంలో ఒక సెషన్ మొత్తానికి జగదీష్ రెడ్డి సస్పెండ్ కావడమనేది బీఆర్ ఎస్‌కు మింగుడు పడని విషయం.అసెంబ్లీ సమావేశాలకు ముందు కేసీఆర్ ప్రత్యేకంగా బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. అప్పుడే ఆయన ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో జగదీశ్ రెడ్డితో ఆ వ్యాఖ్యలు కేసీఆరే చేయించి ఉంటారని కాంగ్రెస్ నేతలు సందేహిస్తున్నారు. ఆయన వ్యాఖ్యల వివాదం అటు తిరిగి ఇటు తిరిగి కేసీఆర్‌కు తగలడంతో పార్టీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నాయి. అందుకే, ఆయన సస్పెన్షన్ విషయంపై నిరసనలు ఆపేసినట్లు తెలుస్తోంది. పైగా హోలీ సందడిలో వారి నిరసనలు పట్టించుకొనేవారు కూడా ఎవరూ లేరని, అందుకే మళ్లీ అసెంబ్లీ సమావేశాల టైమ్‌లోనే నిరసనలు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.అయితే బీఆర్ఎస్ దగ్గర ఉన్న మరో ఆప్షన్.. సస్పెన్షన్ అంశాన్ని రాజకీయం చెయ్యడం. దీనిపై వారు న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది. అలాగే సభలో మిగతా ఎమ్మెల్యేలతో కూడా అలాగే మాట్లాడించి సస్పెండ్ అయ్యేలా వ్యూహం రచిస్తుందా? లేదా అక్కడితో ఆ మ్యాటర్ వదిలేస్తుందా అనేది చూడాలి. అయితే, ఈ విషయాన్ని అక్కడితో వదిలేస్తే జగదీశ్ రెడ్డి తప్పు చేశారని బీఆర్ఎస్ అంగీకరించినట్లు అవుతుంది. ఈ నేపథ్యంలో ఆయన మాటల గురించి కాకుండా.. కేవలం సస్పెన్షన్ విషయాన్నే హైలెట్ చేస్తూ నిరసనలకు దిగే అవకాశం ఉంది. మరి దీనిపై కేసీఆర్ వ్యూహం ఏ విధంగా ఉంటుందో చూడాలి. సస్పెన్షన్‌పై నిరసన? లేదా సైలెన్సా అనేది చూడాల్సి ఉంది.

# రాములమ్మ దూకుడు షురూ

**హైదరాబాద్ :** రాజకీయాల్లో శాశ్వత శత్రవులు, శాశ్వత మిత్రులు వుండరు. ప్రస్తుత రాజకీయాల్లో ఎవరు, ఎప్పుడు ఏ పార్టీ వైపు మారుతారో చెప్పడం కష్టమే. అలా ఉన్నాయి రాజకీయాలు కూడా. కేవలం తెలుగు రాష్ట్రాలకు మాత్రమే పరిమితం కాలేదు. దేశవ్యాప్తంగా ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. కాకపోతే తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి.తెలంగాణ కాంగ్రెస్‌లో ఫైర్ బ్రాండ్ విజయ శాంతి. దాదాపు 15 ఏళ్ల తర్వాత ఆమె పదవి అందుకున్నారు. అంతకుముందు టీఆర్ఎస్ తరపున మెదక్ నుంచి ఎంపీగా గెలుపొందారు. మారిన రాజకీయాల నేపథ్యంలో గత ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో అడుగుపెట్టారు. స్టార్ క్యాంపెయిన్‌గా చాలా నియోజకవర్గాలను తిరిగారు. ఎమ్మెల్యే కోటాలో ఆమెకు ఎమ్మెల్సీ సీటు ఇచ్చింది కాంగ్రెస్.రాములమ్మ సేవలు ఎమ్మెల్సీగా కాకుండా మరింత విస్తృతం చేయాలని పార్టీ పెద్దలు ఆలోచన చేస్తున్నారట. ఈ క్రమంలో విజయ శాంతికి హైకమాండ్ కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు ఓ వార్త హంగామా చేస్తోంది. రేవంత్ కేబినెట్‌లో చోటు కల్పించబోతున్నట్టు తెలుస్తోంది. కేబినెట్‌లోకి తీసుకున్న తర్వాత ఆమెకి ఏ పదవి ఇస్తారనే దానిపై రకరకాలుగా ప్రచారం సాగుతోంది.రేవంత్ కేబినెట్‌లో దాదాపు ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఏడాదిగా వాటిని భర్తీ చేస్తారని ప్రచారం సాగింది. ఇప్పటివరకు పెండింగ్‌లో పడుతూ వస్తోంది. కేబినెట్ విస్తరణలో రాములమ్మతోపాటు మిగతా నేతలకు పదవులు ఇస్తారని అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విజయశాంతికి మంత్రి పదవిని ఇవ్వడం ద్వారా పార్టీకి అడ్వాంటేజ్ అవుతుందని హైకమాండ్ లెక్కలు వేస్తోంది.ఏకగ్రీవంగా విజయశాంతి ఎన్నికైనట్టు ప్రకటించగానే గురువారం సాయంత్రం మీడియా ముందుకు వచ్చేశారు విజయశాంతి. బీజేపీతోపాటు బీఆర్ఎస్‌పై ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీ ఏం చేసింది.. గతంలో కేసీఆర్ ఏమి చేశారు? మొత్తం గుట్టు విప్పి బయటపెట్టారు. ఈ రెండు పార్టీలకు తాను సేవలు అందించానని, సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే పార్టీ నుంచి బయటకు రావాల్సి వచ్చిందన్నారు. తాను ఎమ్మెల్సీ అయినందుకు ఎందుకు బాధపడుతున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు.ప్రస్తుతం రాములమ్మ వ్యవహారశైలిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జాగ్రత్తగా గమనిస్తున్నారు. ఆమె మాట్లాడిన ప్రతీ మాటను గమనిస్తున్నారు. గతంలో జరిగిన విషయాలు ఆమె బయట పెట్టడంతో ప్రస్తుతానికి ఆ పార్టీ నేతలు నోరు మెదపలేదు. ఎందుకంటే గతంలో ఏం జరిగిందో ఇప్పుడున్న నేతల్లో కొంతమంది మాత్రమే తెలుసు.అసెంబ్లీ సమావేశాల తర్వాత పార్టీ నేతలతో సమావేశం కావాలని నిర్ణయించారట కేసీఆర్. దీనిపై ఆ పార్టీ నుంచి ఓ ఫీలర్ బయటకు వచ్చింది. విజయశాంతికి ఏ విధంగా చెక్ పెట్టాలని దానిపై వ్యూహ రచన చేస్తున్నారట. ఆమెని కంట్రోల్ చేయకుంటే పార్టీకి ఇబ్బందులు తప్పవని అంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఏడాది సీఎం రేవంత్‌రెడ్డి దూకుడుగా వెళ్లారు. సెకండ్ ఇయర్ రాములమ్మ వంతు కానుంది. జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నారు కారు పార్టీ నేతలు. ఈమెని ఎదుర్కోవడం అంత ఈజీ కాదన్న రీసౌండ్ కారు పార్టీలో అప్పుడే మొదలైపోయింది.

## పద్మశాలి సంఘం అడహాక్ కమిటీ ఎన్నిక



**మందమర్రి,మార్చి16(సూర్యరేఖ)**పద్మశాలి అధ్యక్ష పదవి ఎన్నికల నిర్వహణ కొరకు ఐదుగురు సభ్యులతో కూడిన మార్కెట్ ఏరియా పద్మశాలి సంఘం అడహాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మార్కెట్ లోని పద్మశాలి భవనంలో ఆదివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అడహాక్ కమిటీని ఎన్నుకున్నారు.ఇంతవరకు అధ్యక్షునిగా పనిచేసిన బత్తుల శ్రీనివాస్ ప్యానెల్ పదవి కాలం ముగిసి పోవడంతో మెజారిటీ సభ్యుల ఆమోదం మేరకు పాత కమిటీని రద్దు చేశారు. నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించే వరకు సంఘం బాధ్యతలు నిర్వర్తించేందుకు ఓ రాజశేఖర్,పుట్ట సదానందం,పిట్టల సుధాకర్,లక్షెట్టి రమేష్,గొనే శ్రీనివాస్,లను ఆడహాక్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అడహాక్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...అడహాక్ కమిటీ ఆధ్వర్యంలో కులబాందవుల నూతన సభ్యత్వం నమోదు చేయడంతో పాటు,కమిటీ ఎన్నికల నిర్వహణ అడహాక్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పద్మశాలి కుటుంబ సభ్యులు వారి సమస్యల పరిష్కారం కోసం అడహాక్ కమిటీ సభ్యులను సంప్రదించాలని సూచించారు.పట్టణ కమిటీ ఎన్నికలు జరిగే వరకు కులస్తులు అడహాక్ కమిటీకి సహకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా తోడ్పాటునందించాలని, అలాగే సంఘం అభివృద్ధికి,సేవ చేసేందుకు పట్టణ మార్కెట్ సభ్యులు సలహాలు సూచనలు అందించాలని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా సంఘం అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు.

## కార్మికులకు వేసవి ఉపశమన చర్యలు చేపట్టండి

**సిఐటియు నాయకులు**




**రామకృష్ణాపూర్,మార్చి 16 (సూర్యరేఖ)** వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సింగరేణి ఉపరితలంలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సౌకర్యార్థం వేసవి ఉపశమన చర్యలు చేపట్టి పనివేళలు మార్చాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు సాంబారు వెంకటస్వామి అల్లి రాజేందర్,లు డిమాండ్ చేశారు.రామకృష్ణాపూర్ లోని యూనియన్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...అన్ని గనులు డిపార్ట్మెంట్లలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్‌లు వాటర్ రిఫ్రిజిరేటర్ లకు మరమ్మతులు చేపట్టి కార్మికులకు అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు.వేసవి ఉపశమన చర్యలు చేపట్టి పని సమయ వేళలు మార్పు చేసేందుకు గుర్తింపు సంఘం యాజమాన్యంతో మాట్లాడాలని డిమాండ్ చేశారు.ఓసిపి,సిహెచ్పి, వర్క్ షాప్,సివిల్ లలో అవుట్ డోర్ లో పనిచేసే కార్మికులకు,గనుల పైన ఎండలో పని చేసే ప్రతి ఒక కార్మికునికి మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలన్నారు. ఆఫీసులలో ఎండకు కంప్యూటర్లు మొరాయించే పరిస్థితి ఉన్నందున యాజమాన్యం ఏసీల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు.గుర్తింపు సంఘం గత మూడు నెలలుగా ఏరియాలో పాల్గొన్న స్ట్రక్చర్ సమావేశాల్లో పరిష్కరించిన సమస్యలను కార్మికులకు తెలియజేయాలన్నారు.చైర్మన్ స్థాయిలో జరిగిన సమావేశంలో కోల్ ఇండియాలో అమలవుతూ సింగరేణిలో అధికారులకు అమలవుతున్న అలవెన్సులపై ఐటిమాఫీ ఒప్పందాన్ని అమలు చేయించ లేకపోయారని వారు విమర్శించారు.ఎన్నికల హామీగా ఇచ్చిన రూ.20 లక్షల రుణాన్ని అమలు చేయించలేక పోయారని వారు గుర్తింపు సంఘం పై తీవ్రంగా మండిపడ్డారు.కష్ట పడి పని చేసే వారిని కాకుండా నిరంతరం ఉచిత మస్టర్లు పడిపోయే వారిని గనులలోకి పంపి చైర్మన్ ఆదేశాలను అమలు చేయాలని, యాజ మాన్యం ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు ఇవ్వకూడదని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, ఆలువాల సంజీవ్,ఆర్గనైజర్ ఆదర్శ్, శ్రీకాంత్,శ్రీధర్,లింగాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ పార్టీ





**అందోల్,మార్చి16 (సూర్యరేఖ)** మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు చేవెళ్ల విట్టల్ ముదిరాజ్, మైనార్టీ కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు వక్పుద్ మియా,లు అన్నారు.సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం,రాయికోడ్ లో నిర్వహించిన ఇఫ్తార్ పార్టీలో మైనార్టీ నాయకులు బాలమొల్ల తుకారం ఇఫ్తార్ పార్టీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ముస్లింలకు రంజాన్ మాసం పవిత్రమైన మాసం అన్నారు.రంజాన్ మాసంలో కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు.ఇఫ్తార్ విందుతో సోదరభావం పెంపొంది లౌకిక విలువలు కాపాడుతూ ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతుందంటారు.చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ పెద్దలు,మజీద్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# ఎద అందాలతో పిచ్చెక్కిస్తున్న ప్రగ్యాజైస్వాల్




## ‘పుష్ప 3’ వచ్చేది అప్పుడే..

### క్లారిటీ ఇచ్చిన మైత్రీ మూవీ మేకర్స్

అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం ‘పుష్ప 2 ది రూల్’ సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించింది. గతేడాది డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. దాదాపు రూ.1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి ప్రభాస్ బాహుబలి 2 పేరు మీద ఉన్న అత్యధిక వసుళ్ల రికార్డును అధిగమించింది. అయితే ఈ సినిమా చివరిలో పార్ట్ 3 ఉండబోతుందంటూ చిత్రబృందం హింట్ ఇచ్చి వదిలేసింది. పుష్ప 3 ది ర్యాంపేజ్ అంటూ 3వ భాగం రాబోతుండగా.. అసలు ఈ ప్రాజెక్ట్ ఉంటుందా అనే డౌట్ అటు అల్లు అర్జున్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్‌కు కూడా కలిగింది. అయితే 3వ భాగం ఉందని తాజాగా తెలిపాడు ఈ చిత్ర నిర్మాత మైత్రీ మూవీ మేకర్స్ అధినేత రవిశంకర్. ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తుండగా.. నితిన్ కథానాయకుడిగా నటిస్తున్నాడు. ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రయూనిట్ విజయవాడలోని దుర్గమ్మను దర్శించుకుంది. అనంతరం చిత్రనిర్మాత ప్రెస్‌మీట్‌తో మాట్లాడుతూ.. రిపోర్టర్స్ పుష్ప 3 ప్రస్తావన తీసుకురాగా.. పుష్ప 3పై రవిశంకర్ స్పందిస్తూ.. పుష్ప 3 ర్యాంపేజ్ ఉందని.. వచ్చే ఏడాది షూటింగ్ ప్రారంభించి.. 2028లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు రవిశంకర్ వెల్లడించాడు.

## భారీ ధరకు అమ్ముడుపోయిన నాని ‘హిట్ 3’ ఓటీటీ రైట్స్

అగ్ర కథానాయకుడు నాని సినిమా సినిమాకి తన మార్కెట్‌ను పెంచుకుంటూ పోతున్నాడు. హాయ్ నాన్న, సరిపోదా శనివారం సినిమాలతో హిట్లు అందుకున్న నాని రీసెంట్‌గా కోర్ట్ సినిమాతో మరో హిట్‌ని ఖాతాలో వేసుకున్నాడు. అయితే ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ఓటీటీ రైట్స్‌కి సంబంధించి ప్రస్తుతం ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమా ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ ఏకంగా రూ.54 కోట్లకు దక్కించుకున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు వైరల్‌గా మారాయి. సినిమా సినిమాకు నాని డిమాండ్ పెరుగుతుండడంతో ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రీసెంట్‌గా కోర్ట్ హిట్టవ్వడం, ఇప్పుడు ఓటీటీ డీల్ చూస్తుంటే నాని పట్టిందల్లా బంగారమవుతుందని టాక్ వినిపిస్తుంది. ఇక హిట్ 3 విషయానికి వస్తే.. క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌తో రానున్న ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నారు.





## ద్యార్థులతో కలిసి డ్యాన్స్ ఇరగదీసిన నితిన్, శ్రీలీల

ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్ మూవీ తర్వాత రాబిన్ హుడ్ సినిమాలో మరోసారి జత కట్టారు టాలీవుడ్ హీరో, హీరోయిన్లు నితిన్- శ్రీలీల. భీష్మ సినిమాతో ఫేమస్ అయిన వెంకీ కుడుముల ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో నటిస్తుండడం విశేషం. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, రవి శంకర్ భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మంకంగా ఈ సినిమాను నిర్మించారు. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్లలో భాగంగా ఇప్పటికే రిలీజైన పోస్టర్స్, సాంగ్స్, టీజర్స్ ఆడియెన్స్ ను బాగా ఆకట్టుకున్నాయి. కాగా సినిమా విడుదల తేదీ దగ్గర పడటంతో రాబిన్ హుడ్ మూవీ టీమ్ ప్రమోషన్లలో స్పీడ్ పెంచింది. ఇందులో భాగంగా తాజాగా రాజమండ్రిలోని ఐఎస్‌టీఎస్ కాలేజీకి వెళ్లారు హీరో, హీరోయిన్లు నితిన్, శ్రీలీల. ఈ సందర్భంగా తమ సినిమా గురించి అక్కడి విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు. అనంతరం స్టూడెంట్స్‌తో నితిన్, శ్రీలీల కలిసి ‘వేరెవర్ యు గో’ అనే సాంగ్‌కు అదిరిపోయే స్టెప్పులు వేశారు. నితిన్, శ్రీలీల డ్యాన్స్ కు సంబంధించిన వీడియోను మైత్రీ మూవీ మేకర్స్ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. దీంతో ఈ వీడియో కాస్త నెట్టింట వైరల్‌గా మారింది. దీనిని చూసిన సినీ అభిమానులు, నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ‘జోడీ అదుర్స్.. వావ్ సూపర్.. చాలా బాగా డ్యాన్స్ చేశారు’ అంటూ కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు. రాబిన్ హుడ్ సినిమాలో వెన్నెల కిశోర్, రాజేంద్ర ప్రసాద్, దేవదత్తా నాగ, షైన్ టామ్ చాకో, ఆడుకలం నరేన్, మైమ్ గోపి తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇక కేతిక శర్మ ఓ స్పెషల్ సాంగ్ లో సందడి చేయనుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,